


### 31న 9వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్

# అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు

**మెదక్ అర్బన్, జనవరి28 ప్రభాతవార్త:** 9వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ అండర్-8, 10, 12, 14 బాయ్స్ అండ్ గర్ల్స్ మెదక్ పట్టణంలోని స్థానిక ఇందిరాగాంధీ స్టేడియం ఈ నెల 31వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు మెదక్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఉంటాయని మెదక్ డిస్ట్రిక్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అరుణార్థి వెంకటరమణ, మధుసూదన్‌లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో అండర్-8, 10, 12, 14 వయస్సు గల బాల బాలికలకు రన్స త్రో, జమ్స్ విభాగాల్లో ఎంపికలు జరుగుతాయని, ఇందులో పాల్గొనే క్రీడాకారులు వయస్సు ధృవీకరణ పత్రం తీసుకొని రావాలన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు వచ్చే నెల ఫిబ్రవరి మాసంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మెదక్ జిల్లా తరపు పాల్గొంటారని వారు వివరించారు. ఇతర వివరాలకు 9963005540 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

# భూకబ్జాదారులపై చర్యలు తీసుకోండి

**జహీరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** కోహీర్ పట్టణంలోని సర్వే నంబర్ 44లోని తమ బ2 ఎకరాల 3 గుంటల భూమిని మాజీ సర్పంచ్ కుమారుడు కలీం తన అనుచరుడు అస్లాంతో కలిసి కబ్జా చేసుకుని తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నరని, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోహీర్ పట్టణానికి చెందిన బజార్ ఇంజనీర్ ఎండి ఎంబి అలీ అక్బర్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పట్టణంలోని తొప్పిగడ్డ ప్రాంతంలో తమ భూమిని రాత్రికి రాత్రి జెసిబిలతో తమ పట్టా భూమిని ఆక్రమించుకుని నిర్మాణాలు ఏపడుతున్నారని తెలిపారు. తమ భూమిని పరిశీలించేందుకు జనవరి 22న వెళ్లగా పట్టణానికి చెందిన కలీం, అస్లాంలు తమ అనుచరులతో వచ్చి కవేలి గ్రామం వరకు వెంబడించి తనను చంపేందుకు యత్నించగా తన ప్రాణాలను కాపాడుకున్నానని గుర్తు చేవారు. తమ భూమితో పాటు పక్కలో ఉన్న కందకంను సైతం కబ్జా చేసుకున్నారని విచారం వ్యక్తం చేశారు. కబ్జా దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు, పాలకులకు వినతి చేశారు.



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన గిరిజ సంఘం నాయకులు

## సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి

**జహీరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** సంత్ శ్రీసేవాలాల్ మహారాజనజయంతిని పురస్కరించుకుని నేషనల్ హాలిడేగా ప్రకటించాలని గిరిజన సంఘం నాయకులు కేంద్ర జౌళి పర్యాటక శాఖామాత్యులు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డికి వినతి చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని కిషన్‌రెడి నివాసంలో గిరిజన సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించి వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్బంగా ఆల్ ఇండియ ట్రైబల్ ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వినయ్‌పవర్ మాట్లాడుతూ మాట్లాడుతూ గోర్‌బోలిను 8వ షెడ్యూల్డ్‌లో చేర్చాలని వినతి చేశామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్, అఖిలేష్ జాదవ్, నేషనల్ అడ్వైజర్ పిక్లా,రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ గోవింద్ ఉన్నారు.

### పుల్లూర్ లక్ష్మీనరసింహ దేవాలయ చైర్మన్‌గా కనుకయ్యగౌడ్



పుల్లూర్ లక్ష్మీనరసింహా దేవాలయ నూతన కమిటీ

**సిద్దిపేట రూరల్, జనవరి 28, ప్రభాతవార్త:** పుల్లూర్ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం చైర్మన్‌గా పుల్లూరు కనుకయ్యను నియమిస్తూ ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆదివారం సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ పూజాల హరికృష్ణ సిద్దిపేటలో ఆయనతో పాటు నియమితులైన డైరెక్టర్లు యాదగిరి, దేవిరెడ్డి, రాములు, రవి, కిష్టయ్య, కనుకయ్యలకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కనుకయ్యగౌడ్ మాట్లాడుతూ తమపై నమ్మకంతోఇచ్చిన పదవిని సక్రమంగా నిర్వహిస్తానని,తమ నియామకానికి సహకరించిన దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి, రాములు, అంజిరెడ్డి, గుర్రం అంజిరెడ్డి, బహదూర్‌రెడ్డి, వాహబ్, అహ్మద్, శ్రీనివాస్‌రెడ్డి, రామస్వామి, రాజిరెడ్డి, శివప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**హెచ్ఎంఎస్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఈశ్వర్‌ప్రసాద్**

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**



మాట్లాడుతున్న ఈశ్వర్‌ప్రసాద్

కేంద్ర ప్రభుత్వ కార్మిక,రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్ పిలుపునిచ్చారు.ఆదివారం పట్టణ కేంద్రంలోని బిడి కార్మిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లాలోని 7 మండలాల బిడి కార్మికులు,రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి హాజన ఈశ్వర ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉన్న చట్టాలను రద్దు చేస్తూ యాజమాన్యాలలకు ఉపయోగపడేలా నాలుగు కార్మిక చట్టాలను ఉపయోగపడేలా రూపొందించిందని దీనిని నిరసిస్తూ ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్త సమ్మె చేపడుతున్నామని ఈ బంద్‌లో ప్రతీ ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు ప్రసాద్,మధు, లక్ష్మణ్, రాములు, రమేష్, నగేష్, కృష్ణ, నరసింహులు, కౌసల్య, రాజేశ్వరి, లలిత, రామలక్ష్మి, అనిత, రామచంద్రం, లక్షణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### జ్ఞానేశ్వర్ మహారాజ్ పాదయాత్ర

**మునిపల్లి, జనవరి 28, ప్రభాతవార్త:** జీవన్ముక్త సంస్థాన పీఠాధిపతి జ్ఞానేశ్వర్ మహారాజ్ ఆధ్వర్యంలో భక్తులు పాదయాత్ర నిర్వహించారు. మండలంలోని అంతారం నుంచి పండరిపూర్ వరకు పాదయాత్రగా చేరుకుని స్వామి వారిని దర్శించుకోనున్నామన్నారు. పాదయాత్రీకులు భక్తి భావంతో నడవాలని, లోక కళ్యాణం కోసం పాదయాత్ర నిర్వహిస్తున్నామని పీఠాధిపతి జ్ఞానేశ్వర్ మహారాజ్ పేర్కొన్నారు.

### దీక్షను విరమింపచేసిన కమిషనర్

**రామచంద్రాపురం, జనవరి 28, ప్రభాతవార్త:** తెల్లాపూర్‌లో ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని డిమాండ్ చేస్తూ కౌన్సిలర్ భరత్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను మున్సిపల్ కమిషనర్ ఆదివారం నిమ్మరసం అందించి విరమింపచేయించారు. నిరాహార దీక్షకు ఆయా వర్గాల నుంచి(మేధావులు, యూనివర్సిటీ విద్యార్థులు, కుల సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు) సంపూర్ణ మద్దతు లభించింది. దీక్షను విరమించాలని కమిషనర్ సమ్మయ్య కౌన్సిలర్ భరత్‌కు కొబ్బరి నీరందించారు. కార్యక్రమంలో అంబేద్కర్ రైట్ జాతీయ నాయకులు జేబీ రాజు, గద్దర్ గళం చైర్మన్ కొల్లూరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి కవి, రచయిత డాక్టర్ పసునూరి రవీందర్, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీపతి రాముడు, కుమార్ గౌడ్, చిలకమర్రి ప్రభాకర్‌రెడ్డి, రవి, వినయకళ, నాగం కుమార స్వామి, ధనుజంయ్, కోటి లింగం, విజయ్, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భరత్‌కు నిమ్మరసం అందించి నిరాహార దీక్షను విరమింపచేస్తున్న కమిషనర్

# ఘనంగా రంగనాథస్వామి కళ్యాణోత్సవం

**పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**రథోత్సవానికి రూ.15 లక్షల విరాళం**

**జోగిపేట, జనవరి 28, ప్రభాతవార్త:** అందోలులోని గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం కన్నులపండుగా సాగింది. ఆదివారంనాడు భూనీలసమేత రంగనాథస్వామి దేవాలయంలో ప్రతిఏడు మాదిరిగానే ఈసారి కళ్యాణోత్సవం ఘణంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణోత్సవంలో నిర్వహిచిన టెంకాయల వేలంపాటలో పాల్గొని ఓ టెంకాయను రూ.10116కు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి రథోత్సవానికి 15లక్షల విరాళం ప్రకటించి, ముందుగా 2లక్షల రూపాయలను వేదపండితులకు అందచేశారు. కాగా జోగిపేటకు చెందిన కౌన్సిలర్ చిట్టిబాబ దంపతులు, అందోలుకు చెందిన కౌన్సిలర్ హరిక్రిష్ణగౌడ్ దంపతులు, మాజీ కౌన్సిలర్ ప్రదీప్‌గౌడ్ దంపతులు కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామివారి కళ్యాణం జరిపించారు.



రంగనాథస్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సట్టి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి...**

జోగిపేటలో మల్లికార్జున స్వామి ఆలయంలో నిర్వహించిన సట్టి ఉత్సవాల్లో మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ఆలయంలో అసంపూర్తి పనుల నిమిత్తం రెండుకోట్ల రూపాయలు మంజూరు చేయిస్తానని తెలిపారు. అనంతరం కురుమ సంఘం ఆధ్వర్యంలో మహిళలు పెద్దఎత్తున బోనాలు తీసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సురెందర్‌గౌడ్, రంగ సురేష్‌గుప్త, డాకూరి శంకర్, రేఖా ప్రవీన్, కొనబోయిన నాగరాజు, చందర్, దుర్గేష్, మున్సిపల్ ఛైర్మెన్ గూడెం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన మంచాల శ్రీనివాస్

## కార్యకర్తలకు అండగా ఉంటా

### మంత్రి పొన్నం ప్రభాకర్

**కొండపాక, జనవరి 28, ప్రబాతవార్త :** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దుద్దెడ గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంచాల చిన్న శ్రీనివాస్ టిఆర్ఎస్ పార్టీ నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో, డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంటా నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కార్యకర్తల సత్తా ఎమిటో చూపిస్తామన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పని చేసి రాష్ట్రంలోని అన్ని ఎంపి స్థానాలను గెలుకునేలా కృషి చేయాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామిలను కాంగ్రెస్ పార్టీ తప్పకుండా నెరవేరుస్తుందని వివరించారు. ఆయనతో పాటు మరో 150 మంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంచాల శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీని మరింత పటిష్టం చేయడానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కొండపాక, కుకునూరుపల్లి మండల పార్టీల అధ్యక్షులు వాసరి లింగరావు, విరుపాక శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఖేలో ఇండియా విజేతలకు బహుమతులు

**సదాశివపేట, జనవరి 28, ప్రభాతవార్త:** ఈ నెల 18 నుంచి 22వ తేదీ వరకు తమిళనాడులోని కోయంబత్తూర్‌లోజరిగిన ఖేలో ఇండియా ఉమెన్ ఉషు లీగ్ సౌత్‌జోన్ పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులను ఆదివారం పట్టణంలో ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులను సంగారెడ్డి జిల్లా ఉషు కార్యదర్శి చందర్, అధ్యక్షులు శంకర్‌లు క్రీడాకారులు ప్రత్యేకంగా అభినందించారు. మహారాష్ట్రలో జరిగిన జెకెప అంతర్జాతీయ క్రీడల్లో నమ్రత బ్లాక్ బెల్ట్ సాధించినందుకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సర్టిఫికెట్ అందచేశారు.



ఖేలో ఇండియా విజేత క్రీడాకారులను అభినందిస్తున్న అధికారులు



బోరంచ నల్లపోచమ్మను దర్శించుకుంటున్న బిగ్‌బాస్ విన్నర్ పల్లవి ప్రశాంత్

### బోరంచ పోచమ్మను దర్శించుకున్న బిగ్‌బాస్ ఫేమ్ పల్లవి ప్రశాంత్

**మనూర్, జనవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలో కొలువున్న బోరంచ నల్లపోచమ్మ ఆలయాన్ని బిగ్ బాస్ ఫేమ్ పల్లవి ప్రశాంత్ ఆదివారం దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న పల్లవి ప్రశాంత్‌ను ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా పల్లవి శ్రీకాంత్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకాంత్ స్వామి, సిద్దు స్వామి, నాగ స్వామి,రమేష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### భక్తులతో కోలాహలంగా ఏడుపాయల ఆలయం

**పాపన్నపేట, జనవరి 28, ప్రభాతవార్త:** పవిత్ర పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయ పరిసరాలు ఆదివారం భక్తులతో కోలాహలంగ మారాయి. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి భోనాలు సమర్పించి ఒడి బియ్యం నింపి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అమ్మవారి దర్శనానికి ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటి చైర్మన్ మోహన్‌రెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, రవివీర్‌కుమార్, ప్రతాపరెడ్డి, తోట నరసింహులు, వరుణాచారి, రాజు, శ్రీకాంత్‌లు తగు చర్యలు తీసుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులతో ఆలయ అర్చకులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీధర్‌లు వేద మంత్రాలు వల్లిస్తు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

# సిఎం కుర్చీని కించపరిచేలా మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**మెదక్ అర్బన్, జనవరి 28 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక బాధ్యత, హుందాతనం పెరగాలి కానీ, ఆ కుర్చీని కించపరిచే విధంగా, ఇంకా ప్రతిపక్షంలో ఉన్నా అనే విధంగా మాట్లాడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు ఆరోపించారు. ఆదివారం మెదక్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం మెదక్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా మాజీ మంత్రి హరీష్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 24 గంటల కరెంట్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రోజులకు 14 గంటల కరెంట్ మాత్రమే ఇస్తుందని, మోటార్‌లు, ట్రాన్స్‌ఫార్మర్లు మళ్లీ కాలుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీపై సంతకం పెడతామన్నారని, రెండు నెలలైనా అమలు చేయలేదన్నారు. రుణమాఫీ చేయకుండా పార్లమెంట్ ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓట్లు వేస్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని 44 లక్షల మంది పెన్షన్‌దారులకు రూ. 4 వేలు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. తమ ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారని, పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని, ఎవరూ అధైర్యపడొద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల మీద దాడిని మానుకోవాలని,ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుమీద దృష్టి పెట్టాలని సూచించారు. రైతులకు ధాన్యం విక్రయాలపై బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాకముందే బోనస్, 2 లక్షల రుణమాఫీ, పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితబంధు డబ్బులను ఫ్రీజ్ చేసి దళితుల ఉసురు పోకున్నారని, అలాగే గొల్ల కురుమలు కట్టిన డీడీలు ఇవ్వకుండా, వారికి గొర్లు ఇవ్వకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం మెదక్ పట్టణానికి 50 కోట్లు, ఏడుపాయల అభివృద్ధికి 100 కోట్లు నిధులు కేటాయించిందని, ఇప్పుడు ఆ నిధులన్నీ వాపస్ వెళ్లాయని, ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతికార్యకర్త కష్టపడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తూ చర్చ పెట్టాలన్నారు. కాంగ్రెస్ మెడలు వంచైనా సరే వారు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా పోరాటం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ జూటమాటలు, అబద్ధ ప్రచారం చేస్తుందని ఆరోపించారు. జిల్లా పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ మొన్న జరిగినఎన్నికల్లో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడిందని, ఎవరూ వెనకడుగు వేయకుండా చిన్న ఆటంకంగా భావించి ముందుకు దూసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్షాలు చెప్పి మాయ మాటలు, నెరవేర్చని హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చే పరిస్థితిలో లేదన్నారు. ప్రజలకు మేమున్నామనే భరోసా ఇస్తూ ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతిరెడ్డి, రాష్ట్ర నాయకులు ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, నియోజకవర్గంలోని పట్టణ, మండలాల పార్టీ అధ్యక్షులు గంగాధర్, అంజాగౌడ్, గజవాడ నాగరాజు, మహేందర్‌రెడినడ, రాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఎంపీపీలు శేరి నారాయణరెడ్డి, యమున జయరాంరెడ్డి, దేశెట్టి సిద్ధిరాములు, శంకరంపేట (ఆర్) జెడ్పీటీసీ మాధవి రాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




మాట్లాడుతున్న హరీష్‌రావు



గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

# గ్రామాల అభివృద్ధికి కృషి

**-నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**

**కొల్చారం, జనవరి 28 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొల్చారం మండలంలో ఎమ్మెల్యే వారు సుడిగాలి పర్యటన చేశారు. ఏటిగడ్డ మాందాపూర్, జలాల్‌పూర్, కొంగోడ్ గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారిని ఏటిగడ్డ మాందాపూర్ సర్పంచి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులను, పారిశుధ్య కార్మికులను సునితాలక్ష్మారెడ్డి, చిలుముల మదన్‌రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. రైతు భరోసా పథకం ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్ గుప్త, ఎంపీపీ మంజుల కాశీనాథ్, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, మెదక్ జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఆర్ డీఈ అమరేశ్వర్, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఏపీవో మహిపాల్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు వీరారెడ్డి, పాశం మానస శ్రీనివాస్‌రెడ్డి, తిరుణగారి గోదావరి వెంకట్‌రాములు, బండి సుజాత రమేష్, కన్నారం రమేష్, చలం ఝాన్సీ యాదగిరి, శివ్వప్పగారి మాధవి శ్రీశైలం, నెల్లి కిష్టయ్య, కరెంటు ఉమా రాజాగౌడ్, బొబ్బిలి ఇందిరా ప్రియదర్శిని, కర్రె లచ్చయ్య, కుకునూరు మంజుల సత్యనారాయణగౌడ్, శ్రీనివాస్‌నాయక్, మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

**బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ బీమా చెక్కు అందజేత...**

కొల్చారం మండలం సంగాయిపేట గ్రామానికి చెందిన మంగలి గోపాల్ గత కొన్ని నెలల క్రితం విద్యుత్ షాక్‌తో మరణించాడు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఇన్సూరెన్స్ ఉండటంతో ఆదివారం నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి మృతుని భార్య కమలకు రూ.2 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, సర్పంచి పాశం మానస శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచి మంగలి నవీన్, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్రె ప్రభాకర్, మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, మత్యంగారి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

### ఐలాపూర్ మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఎంపీపీ దేవానందం

**అమీన్‌పూర్, జనవరి28 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన భ్రమరాంబ మల్లికార్జునస్వామి, శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎంపీపీ దేవానందంలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జీఎంఆర్, ఎంపీపీ దేవానందంలను ఘనంగా సన్మానించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో సర్పంచి మల్లేష్, నాయకులు పట్నం రాజు, మాణిక్ యాదవ్, శ్రీకాంత్, గ్రామ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే



వెలిమల మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, జనవరి 28, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతర ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెరుగుతుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ఆదివారం నిర్వహించిన భ్రమరాంబ మల్లికార్జున జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఉత్సవాలను పురస్కరించి నిర్వహించిన కళ్యాణమహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. స్వామి వారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఆలయ కమిటి బాధ్యులు ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్‌పూర్ జడ్పీటిసి గంగుల సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు రవీందర్‌రెడ్డి, సుచరిత కోమరయ్య, ఆలయకమిటి పాల్గొన్నారు.

### మొదటి బహుమతి పొందిన టిహెచ్ఆర్ టీం

**నంగునూరు, జనవరి 28, ప్రభాతవార్త :** మండలంలోని పాలమాకుల గ్రామంలో టిహెచ్ఆర్ సీజన్ 2 వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆర్గనైజర్స్ చింటూగౌడ్ ఇమ్రాన్‌ల నిర్వహించగా ఈ పోటీలలో 23టీంలు పాల్గొన్నాయని తెలిపారు. ఆదివారం వరకు జరిగిన పోటీలలో ఫైనల్‌కు చేరుకున్న పాలమాకుల టిహెచ్ఆర్ టీం,చంద్రాపూర్‌లు టీంలు పోటీపడ్డాయి.ఈ పోటీల్లో పాలమాకుల టీం ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలవగా చంద్రాపూర్ టీం ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ఆర్గనైటర్స్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన మొదటి రెండు జట్లకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు బహుమతులు అందజేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పి వైస్‌చైర్మన్ రాగుల సారయ్య,మాజీ ఎఎంసి చైర్మెన్ సోమిరెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ కోల రమేష్‌గౌడ్,ఉపసర్పంచ్ ఓజాల్, గ్రామస్థులు ఐలయ్య, దామోదర్, కనుకరాజు, రవి, పంగ రవి, రమేష్, రాజు, తాళ్లపల్లి రాజు, నవీన్, నరేష్‌గౌడ్, పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ**



సిసిరోడ్డు పనులు ప్రారంభిస్తున్న కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్, జనవరి 28 ప్రభాతవార్త: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట లోని ఇందిరమ్మకాలనీలో రూ,38 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను అదివారం కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రజావస రాలకు అనుగుణంగా మౌళిక వసతులు కల్పించే దిశగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మురళీయాదవ్, శ్యామ్‌బాబు, లక్ష్మణ్, దిలీప్, పార్వతి, గోపి స్థానికులు పాల్గొన్నారు.

**ప్లే స్కూల్ ప్రారంభించిన కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ...** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేట కెవిఆర్‌వ్యాలీలో నూతనంగా ఏర్పాటు చేసిన జాయ్ కిడ్స్ ప్లేస్కూల్‌ను అదివారం కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్నారులకు అన్ని వసతులతో కూడిన ప్లేస్కూల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు అనిల్, స్కూల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడి మృతి

దుండిగల్, జనవరి 28 ప్రభాతవార్త: వేగంగా దూసకువచ్చిన లారీ ఢీకొట్టడంతో ఓ ద్విచక్రవాహనదారుడు దుర్మరణం చెందిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఏపీలోని ప్రకాశం జిల్లా, కొనకాల మండలం, బురదపాలేం గ్రామానికి చెందిన పగడాల మల్లి క్రిష్ణ(28) జీవనోపాధి కోసం నెల రోజుల క్రితం నగరానికి వచ్చి దుండిగల్ మున్సిపాలిటీ పరిధి సారేగూడేంలో గదిని అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నాడు. క్రిష్ణ ఓ కన్సల్టెన్సిలో ఉద్యోగం చేస్తూ ఉపాధి పొందుతున్నాడు. ఈక్రమంలో అదివారం ఉదయం క్రిష్ణ స్కూటి(ఎపి07డిఆర్5214)పై సారేగూడేం నుండి గండిమైసమ్మకు వెళ్తుండగా ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలోకి చేరుకోగానే వెనుక నుండి నిర్లక్ష్యంగా వేగంగా దూసుకువచ్చిన లారీ(టిఎస్35టి4554) ఢీకొట్టింది. ఈప్రమాదంలో కిందపోడిపోయిన క్రిష్ణ మీదుగా లారీ వెనుక చక్రాలు దూసుకెళ్ళడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తు చేపట్టారు.

# దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో టీచర్ల పాత్ర కీలకం

**మాజీ ఎమ్మెల్సీరాంచందర్ రావ్**



తిరుమలగిరి కేంద్రియ విద్యాలయంలో టీచర్ల సదస్సులో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీరాంచందర్ రావ్ తదితరులు

కంటోన్మెంట్, జనవరి 28 ప్రభాతవార్త: జాతీయ విద్యా విధానపు ప్రధాన్యతను దృష్టిలో ఉంచుకొని ఎన్ఈఓ 2020 నుంచి కేంద్ర ప్రభుత్వం విద్యా విధానంలో అనేక మార్పులు తెచ్చిందని మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావ్ తెలిపారు. ఆదివారం ఆల్ ఇండియా కేంద్రియ విద్యాలయ టీచర్స్ అసోసియేషన్స్ హైదరాబాద్ రీజియన్ ఆధ్వర్యంలో ఆదివారం తిరుమలగిరిలోని కేంద్రియ విద్యాలయంలో నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. దేశ భవిత్యత్తును తీర్చదిద్దడంతో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. విద్యార్థులకు సమాజంలో విలువలతో కూడిన విద్యా బోధన అందిస్తే భావి భారత పౌరులుగా ఎదుగుతారన్నారు. అందు వల్ల ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు టీ.ప్రభుదాస్, కె.చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ కేంద్రియ విద్యా సంఘటన్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, సిబ్బందికి, సి.జి.హెచ్.ఎస్.లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే మాదిరిగానే విధంగా వైద్య సేవలు అందించాలన్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన ట్రాన్స్‌ఫర్ పాలసీని సవరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.బి.అగర్వాల్, టీ.వెంకటేశ్, రీజినల్ ప్రతినిధులు వెంకటేశ్వర్లు, రంగ స్వామి, పి.రంగయ్య, పి.సుందర్ రావ్,మధుసూదన్, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు జరిగేంతవరకు సర్పంచ్‌లుగా కొనసాగించాలి

**లేని పక్షంలో 2వ తేదీ నుంచి నిరాహారదీక్షలు : తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం హెచ్చరిక**



సమావేశంలో మాట్లాడుతున్న యాదయ్యగౌడ్

సైఫాబాద్, జనవరి 28 ప్రభాతవార్త: ఈ నెలాఖరుతో సర్పంచ్‌ల పదవి కాలం ముగియనున్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేంతవరకు గౌరవ గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా కొనసాగే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. లేని పక్షంలో కనీసం స్పెషల్ ఆఫీసర్‌గానైనా నియమించి ఎన్నికలు జరిగేంతవరకు సర్పంచ్‌లకు గ్రామ పంచాయితీల్లో గౌవరం ఉండే విధంగా అధికారం కల్పించాలని సంఘం కోరింది. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి కొలను శ్రీనివాస్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న సర్పంచ్‌ల బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పంచాయితీలకు స్పెషల్ ఆఫీసర్‌లను నియమిస్తే సహించేది లేదని ఫిబ్రవరి 2వ తేదీ నుంచి గ్రామ పంచాయితీ కార్యాలయాలకు తాళాలు వేసి అక్కడే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. తమ డిమాండ్లపై ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేయడం జరిగిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# తండ్రిని, మేనమామను హత్య చేసిన కొడుకు అరెస్ట్

మైలార్‌దేవ్‌పల్లి,జనవరి 28 ప్రభాతవార్త : డబ్బుల విషయంలో జరిగిన కోట్లాటలో కన్న తండ్రితో పాటు అడ్డువ వచ్చిన మేనమామను అతి దారుణంగా హత్య చేసిన సంఘటనలో మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు ఆదివారం నింధితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మధు కథనం ప్రకారం....బాబుల్‌రెడ్డి నగర్‌కు చెందిన లక్ష్మీ నారాయణ (50) వృత్తి రీత్యా హమాలీ.లక్ష్మీ నారాయణ చిన్న కొడుకు రాకేష్ (24) ఆటో డ్రైవర్.ఇల్లు విక్రయించటంతో అగ్రిమెంట్‌లో ఇచ్చిన 15 లక్షల రూపాయలు విషయంలో తండ్రి లక్ష్మీ నారాయణ,కొడుకు రాకుష్‌ల మధ్య వివాదం చోటు చేసుకుంది.శనివారం సాయంత్రం లక్ష్మీ నారాయణ 15 లక్షల రూపాయలలో కొన్ని డబ్బులు తనకు ఇవ్వాలని భార్యను కోరాడు.అందుకు భార్య నిరాకరించటంతో లక్ష్మీ నారాయణ భార్యను కొట్టాడు.తల్లిని ఎందుకు కొడుతున్నావని కొడుకు రాకేష్ తండ్రి లక్ష్మీ నారాయణను ఇంటి నుంచి బయటకు తీసుకు వచ్చి రహదారి మీద రాడ్‌తో కొట్టడంతో అక్కడకక్కడే మృతి చెందాడు.అదే సమయంలో ఆపడానికి వచ్చిన మేనమామ శ్రీనివాస్ మీద కూడ రాకేష్ దాడి చేయటంతో తీవ్ర గాయాల పాలయ్యాడు.తీవ్ర గాయాల పాలైన శ్రీనివాస్ ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.తండ్రిని,మేనమామను హత్య చేసిన రాకేష్‌ను మైలార్‌దేవ్ పల్లి పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నిరంతర శ్రమ ఫలితమే విజయానికి సోపానం

**జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు**




కుత్బుల్లాపూర్, జనవరి 28 ప్రభాతవార్త : విద్యకు సేవాభావం అంకితమైతే దాని పర్యాయపదమే సత్‌జ్ఞాన్ అనేవిధంగా నిరంతర శ్రమ ఫలితమే విజయానికి సోపానమని జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. కుత్బుల్లాపూర్ వెంకటేశ్వరనగర్ సత్‌జ్ఞాన్ హైస్కూల్ 29వ కల్చరల్‌ఫెస్ట్ స్పందన్‌లో భాగంగా కరస్పాండెంట్ చింతల మల్లేశం అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు తమకంటే అత్యున్నత స్థానానికి ఎదిగినప్పుడే ఆ గురువులకు ఆనందమని తెలిపారు. పిల్లలకు సెల్‌ఫోన్‌లు ఇవ్వకూడదని వారి భవిషత్ ఎదుగుదలకు ఎంతో దోహదమవుతుందన్నారు. సత్‌జ్ఞాన్ హైస్కూల్ కరస్పాండెంట్ చింతల మల్లేశం మాట్లాడుతూ గత 29 సంవత్సరాలుగా విద్యను ఒక యజ్ఞంలా నిర్వహించినందునే ఒకచిన్న సంస్థనేడు భారీవిజయాలకు సోపానమైందన్నారు. 1995లో చిన్నగా ప్రారంభించిన ఈనాడు ఎంతో ఉత్తమ ఆశయాలతో అభివృద్ధి చెందిందన్నారు. అనంతరం జర్మన్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరు లావణ్య మాట్లాడుతూ పాఠశాల కరస్పాండెంట్ నుండి మొదలు ఉపాధ్యాయుల ప్రత్యేకశ్రద్ధ, తల్లిదండ్రుల ప్రోత్సాహం తనను ఎంతో ఎత్తుకు ఎదిగేలా చేసిందన్నారు. సత్‌జ్ఞాన్ హైస్కూల్ మరో పూర్వవిద్యార్థి రాజేశ్ మాట్లాడుతూ ఎన్నిసార్లు ప్రయత్నించి ఫెయిల్ అయినా పట్టుదలతో ప్రయత్నం చేస్తే విజయం ఆధ్యమని తన అనుభవం చెబుతుందన్నారు. కార్యక్రమంలో సత్‌జ్ఞాన్ హైస్కూల్ అధ్యక్షులు చింతల విజయలక్ష్మి, నేతాజీ స్కూల్ డైరెక్టర్ శ్రీమతి నందిని, సత్‌జ్ఞాన్ హైస్కూల్ అకడమిక్ డైరెక్టర్ చింతల మానస్ తదతరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## హైకోర్టు పదవుల నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ
# న్యాయవాదులకు అవకాశం కల్పించాలి

**ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్స్ ఫోరం డిమాండ్**

సైఫాబాద్, జనవరి 28 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో పదవుల నియామకాల్లో ప్రభుత్వ ప్లీడర్, అసిస్టెంట్ ప్లీడర్, ప్రభుత్వ శాఖల స్టాండింగ్ కౌన్సిల్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవుల భర్తీలో ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులకు అవకాశం కల్పించాలని, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌లు అమలు చేయాలని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్స్ ఫోరం ఛైర్మన్, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ ప్రభుత్వాని ్ని డిమాండ్ చేశారు. ఈ నియామకాల్లో అవినీతికి తావులేకుండా చూడాలని, పారదర్శకతను పాటించాలని ఆయన సిఎం రేవంత్‌రెడ్డికి, హైకోర్టు జనరల్‌కు విజ్ఞప్తి చేశారు. గతంలో కెసిఆర్ పాలనలో పదవుల భర్తీల విషయంలో ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులకు తీరని అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. తిరిగి అలాంటి అన్యాయం పునరావృత్తం కాకుండా చూడాలని ఆయన సిఎంను కోరారు.

# ఎమ్మెల్సీ కోదండరామ్‌కు శుభాకాంక్షలు



ఎమ్మెల్సీ కోదండరామ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న దళిత రత్న రవి తదితరులు

కంటోన్మెంట్, జనవరి 28 ప్రభాతవార్త: ఎమ్మెల్సీగా నియమితులైన తెలంగాణ ఉద్యమ నేత కోదండరామ్‌ను ఆదివారం కంటోన్మెంట్ బాలంరాయికి చెందిన దళిత రత్న అవార్డు గ్రహిత దర్గ రవికుమార్ కోదండరామ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దండుమారెమ్మ మాజీ ధర్మకర్త క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవారత్న అవార్డు అందుకున్న రామేశ్వరం నర్సిహ్మా



రవీంద్రభారతి వేదికపై "ఉత్తమ సేవారత్న" అవార్డును అందుకుంటున్న ఖానాపూర్ మాజీ సర్పంచ్ రామేశ్వరం నర్సిహ్మా

నార్సింగి, జనవరి 28 ప్రభాతవార్త : ఖానాపూర్ మాజీ సర్పంచ్, గండిపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మాకు న్యూలైఫ్ థియలాజికల్ సంస్థ "ఉత్తమ సేవారత్న" అవార్డును అందజేసింది. శనివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికపై ఆ సంస్థ ప్రతినిధులు నర్సిహ్మాకు అవార్డును అందజేసి, అభినందించారు. ఖానాపూర్ సర్పంచ్‌గా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమసయ్యలు పరిష్కరించి, మౌళిక వసతులైన మంచినీరు, భూగర్భ డ్రైనేజి, వీధి దీపాలు, సీసీ రోడ్లు, పార్కులు, కమ్యూనిటీహాళ్లు, స్మశాన వాటికలు వంటి అభివృద్ధి పనులు చేయడంతో పాటు బాప్టిస్టు చర్చి నిర్మాణం చేసి, సంఘం అధ్యక్షుడిగా చేసిన పలు సేవలు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా నర్సిహ్మా మాట్లాడుతూ నాకు అప్పగించిన బాధ్యతను అంకిత భావంతో పూర్తి చేశానని, రేయింబవళ్లూ నేను పడ్డ కష్టానికి ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మనకు అప్పగించిన పనిని విజయవంతం చేయడానికి పని చేస్తే గుర్తుంపు అదే వస్తుందన్నారు. నర్సిహ్మాకు ఉత్తమ సేవారత్న అవార్డు రావడం పట్ల ఖానాపూర్ బాప్టిస్టు చర్చి సంఘం సభ్యులు అభినందనలు తెలిపి, సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## పథకాలను మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలి



ఎమ్మెల్సీ అమేర్ అలీఖాన్‌ను కలిసిన చార్మినార్ కాంగ్రెస్ నాయకులు

చార్మినార్, జనవరి 28 ప్రభాతవార్త : గవర్నర్ కోటాలో కొత్తగా ఎమ్మెల్సీగా నియమితులైన అమేర్ అలీ ఖాన్‌ను చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముజీ బుల్లా షరీఫ్ కలిశారు. ముజీబుల్లా షరీఫ్ ఎమ్మెల్సీ అమేర్ అలీఖాన్‌కు పుష్ప గుచ్చాలు అందజేసి శాలువ కప్పి సన్మానించారు.ఈ సందర ్భంగా చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ ముజీబుల్లా షరీఫ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను మైనార్టీలు అన్ని విధాల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమనుల్లా షరీఫ్,మహ్మద్ అస్లాం,మహ్మద్ సలీంలు పాల్గొన్నారు.



మణికొండ మున్సిపల్ పరిధిలో ఆదివారం జరిగిన మల్లన్న జాతర ఉత్సవాల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి

# శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ భూమిని కాపాడే బాధ్యత తీసుకుంటాం

**కాంగ్రెస్ నేత జగదీశ్వర్‌గౌడ్**



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జగదీష్‌గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 28, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను కాపాడేందుకు సాయశక్తుల కృషి చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి.జగదీష్‌గౌడ్ పేర్కొన్నారు. హైదర్‌నగర్ డివిజన్ ఆదిత్య నగర్, అడ్డగుట్ట కాలనీ అసోసియేషన్ సభ్యులతో కాలనీలో ఉన్న పార్కులు మౌళికవసతుల అభివృద్ధిపై ఆదివారం జగదీశ్వర్‌గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిత్య నగర్, అడ్డగుట్ట కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని, ట్రాఫిక్ వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను కమ్యూనిటీ హాల్ నిర్మాణం, అంబీర్ చెరువు, ప్రభుత్వ భూములు, కాలనీలో ఉన్న పార్కు స్థలాలు కబ్జా గురైన విషయాలను కాలనీ అసోసియేషన్ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, భారత్, భగవాన్, నాయుడు, ఎస్.వి. రావు, సాయిరాజు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగుట్ట భ్రమరాంబ మల్లికార్జున స్వామి
# దేవస్థానంలో మౌలిక వసతులు కల్పించాలి



ఎమ్మెల్యే వివేకానందను సన్మానిస్తున్న శివ స్వాములు

పేట్‌బషీరా బాద్, జనవరి 28, ప్రభా తవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే నివాసం కార్యాలయం వద్ద ఆదివారం 129 సూరారం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో శ్రీ నల్లగుట్ట భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్, గురుస్వామి దూదిమెట్ల సోమేష్ యాదవ్‌తో కలిసి పలువురు శివ స్వాములు ఎమ్మెల్యే కెపి వివేకానందను కలిసి నల్లగుట్ట భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు శివ స్వాములు, భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతులైన అండర్ గ్రౌండ్ డ్రేనేజీ, బాత్‌రూమ్‌లను నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్‌లో ఇప్పటికే పలు దేవాలయాలలో మౌలిక వసతులతో అవసరమైన సౌకర్యాలను కల్పించామని, రానున్న రోజుల్లో నల్లగుట్ట భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయన్నారు.

# మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజనీరు ఆత్మహత్య

మైలార్‌దేవ్‌పల్లి,జనవరి 28 ప్రభాతవార్త : జీవితంపై విరక్తి చెందిన ఓ మహిళా సాఫ్ట్ వేర్ ఇంజనీరు ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్ఐ నాగరాజు కథనం ప్రకారం.. సుల్తాన్ బజార్‌కు చెందిన అతిధి భరద్వాజ్ (24) సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పని చేస్తున్నది.అతిధి భరద్వాజ్ మొదటి భర్తతో విడాకులు తీసుకుని ప్రేమించిన ఓ యువకుడితో కలిసి అత్తాపూర్‌లోని హాప్పీ హోమ్స్ ఫార్చ్యూన్ అపార్టుమెంట్‌లో ఉంటున్నది.రెండు నెలలు గర్బిణి అయిన అతిధి భరద్వాజ్ ఫిబ్రవరి నెలలో ప్రేమించిన యువకుడితో వివాహం జరగవలసి ఉంది.కాగా ఆదివారం ఉదయం అతిధి భరద్వాజ్ అపార్టుమెంట్‌లో ఆత్మహత్యకు పాల్పడింది.తీవ్ర మనోవ్యధకు గురైన అతిధి భరద్వాజ్ అత్మహత్యకు పాల్పడిందని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం అతిధి భరద్వాజ్ మృత దేహాన్ని సోదరునికి అప్పగించారు. ఈ కేసును అత్తాపూర్ పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా స్కూల్ వార్షికోత్సవం

నిజాంపేట్, జనవరి 28, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్‌లోని బాచుపల్లి గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కెపి వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రులు ఫలితాల కోసం పిల్లలను ఒత్తిడికి గురి చేయకుండా వారిలో దాగివున్న టాలెంట్‌ను ప్రోత్సహించి పిల్లల చదువుతో పాటు వారికి ఇష్టమైన విభాగంలో రాణించే విధంగా ప్రోత్సహిస్తే ప్రతి విద్యార్థి ఉత్తమ్మ విద్యార్థిగానే రూపొందవచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపురులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దర్శన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విజ్ఞాన్ బోద్రి స్కూల్ వార్షికోత్సవం

నిజాంపేట్, జనవరి 28, ప్రభాతవార్త : కొండాపూర్ వద్ద విజ్ఞాన స్కూల్ ప్రాంగణంలో నిజాంపేట్ విజ్ఞాన బోద్రి స్కూల్ ప్రీ ప్రైమరీ 6లో ఆదివారం 29వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెపి వివేకానంద హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు చేసి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతో అలరించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల మొదటగురువు తల్లి, మొదటి పాఠశాల ఇల్లేనని ఆ తరువాతే పాఠశాల అని పిల్లలు ఎన్ని ఉన్నత శిఖరాలకు చేరిన దానిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమన్నారు. పిల్లల్లో దాగివున్న నూపుణ్యతను వెలికితీసి వారిని వజ్రంగా మార్చడం మాత్రమే పాఠశాలల వంతు అన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో ప్రేమ, ఆపాయ్యాతతో ఉన్నట్టయితే వారిలో తమపై తమకు విశ్వాసం పెరిగి ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పద్మజ, కో ఆర్డినేటర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా ప్రాణాంతకరమైన వ్యాధి కాదు




రక్తదానం చేసిన దాతలకు సర్టిఫికెట్ అందజేస్తున్న జడ్జీలు పావని కాసుల్లా,జక్కుల అనంతలక్ష్మి

నాచారం, జనవరి 28 ప్రభాతవార్త: తలసేమియా ప్రాణాంతకమైన వ్యాది కాదని నివారించగల జన్యూరుగ్మతి అని జగిత్యాల జూనియర్ సివిల్ జడ్జ్ పావని కాసుల్లా, కొమరం భీమ్ అసిఫాబాద్ జూనియర్ సివిల్ జడ్జీలు జక్కుల అనంతలక్ష్మి పేర్కొన్నారు. నాచారం డివిజన్‌లోని జహీర్ మార్గ్‌లో తలసేమియా రోగుల రక్తకొరతను తీర్చేందుకు హెల్తీ లైఫ్ మై బర్త్ రైట్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసింది. సికిల్ సెల్ సొసైటీ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తుంది. ఈ కార్యమానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల జూనియర్ సివిల్ జడ్జ్ పావని కాసుల్లా, కొమరం భీమ్ అసిఫాబాద్ జూనియర్ సివిల్ జడ్జీలు జక్కుల అనం తలక్ష్మి, తలసేమియా సికిల్ సెల్ సొసైటీ ప్రసిడెంట్ రత్నవల్లి హాజరయ్యారు. తలసేమియా ఫ్రీ తెలంగాణయే లక్ష్యంగా ఈ సంస్థ పని చేస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. రామశాస్త్రి సోమంచి, జగన్నాధ శాస్త్రి, ప్రకాష్ శాస్త్రి సోమంచి, శ్రవణ్ వారణాసి, రామ్ ఆకెళ్ల, శ్రీనివాసులు అప్పలచే స్థాపించబడిన హెల్తీ లైఫ్ మై బర్త్ రైట్ సొసైటీ ఆరోగ్యకరమైన జీవన శైలికి సంబంధించిన వివిధ అంశాల గురించి అవగాహణ కల్పించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రక్తదాన శిబిరాలను నిర్వహించడంతో పాటు భవిష్యత్తులలో అంధ పిల్లలకు, అనాథశ్రమాలకు, వృద్ధాశ్రా మాలకు పుస్తకాల, దుస్తులు పంపిణీ చేయాలని ఆలోచనలతో ముందు సాగుతున్నారు. హెల్తీ లైఫ్ బర్త్ రైట్ సొసైటి ముఖ్యం గా ఆహారం, నీరు, పర్యావరణ పరిరక్షణ, శారీరక మానసిక ఆరోగ్యం, తలసేమియా బాధితులకు రక్త సేకరణ అంశాలపై ప్రధాన దృష్టి సారిస్తూ పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందని సికిల్ సెల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ రత్నల్లి కొత్తపల్లి పేర్కొన్నారు.

# తెలంగాణ, కజకిస్థాన్‌ల మధ్య బంధం మరింత బలోపేతం

**కాన్సుల్ హెచ్ఈ నాసిర్ ఆలీఖాన్**



కజకిస్థాన్ కాన్సుల్ హెచ్ఈ నవాజ్ మీర్ నాసిర్ ఆలీఖాన్‌తో జయేష్ రంజన్, మధుయాష్కీ

గచ్చిబౌలి, జనవరి 28 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం, కజకిస్థాన్ దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు హైదరాబాద్‌లోని కజకిస్థాన్ కాన్సుల్ హెచ్ఈ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ ఆలీఖాన్ అన్నారు. నగరంలోని కజకిస్థాన్ కాన్సులేట్ మూడవ వార్షికోత్సవ వేడుకలను నగరంలోని మాదాపూర్‌లోని ఐటిసి కోహినూర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన కజకిస్థాన్ కాన్సుల్ హెచ్ఈ నాసిర్ అలీఖాన్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో కజకిస్థాన్ కాన్సులేట్‌ను ప్రారంభించిన అనంతరం గత మూడేళ్లలో చేసిన పనితీరును ఆయన విశ్లేషించారు. గత మూడేళ్లలో ఎన్నో మైలురాళ్లను తమ ఖాతాలో వేసుకున్నామన్నారు. ఇప్పటికే అస్తానా, టిహబ్‌ల మధ్య ఎంఓయు చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. కజకిస్థాన్ సందర్శించే భారతీయుల కోసం ఉచిత విసా సదుపాయాన్ని కల్పించామని, భారతీయులు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ, కజకిస్థాన్‌ల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకు త్వరలో హైదరాబాద్, కజకిస్థాన్‌ల మధ్య నేరుగా విమానాన్ని ప్రారంభించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డిజిపి రవిగుప్తా, రిపబ్లిక్ ఆఫ్ టర్కీ కాన్సులేట్ జనరల్ హెచ్ఈ ఓర్హాన్ యల్మాన్ ఓకాన్, యుఎఈ కాన్సుల్ జనరల్ హెచ్ఈ ఆరిఫ్ ఆల్నుయి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జితేందర్, ఐటిశాఖ కార్యదర్శి జయేష్ రంజన్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అనీల్‌కుమార్, మెట్రో రైల్ ఎండి ఎన్‌విఎస్.రెడ్డి, ఏఐసిసి అధికార ప్రతినిధి మధుయాష్కిగౌడ్, ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జోన్నలగడ్డ స్నేహజ, టిహబ్ సిఈఓ శ్రీనివాసరావు మహంకాళీ, చిత్ర నిర్మాత అల్లు అరవింద్‌లతో పాటు సలీల్ ఖాదర్, డాక్టర్ మోహన్, మనోహర్‌రెడ్డి, విక్రమ్ జైన్ పాల్గొన్నారు.

# హైదరాబాద్ శివారులో మరో హత్య

**సెల్‌ఫోన్ వివాదంలో హత్యకు గురైన మయన్మార్ వాసి**



సంఘటనా స్థలంలో హతుడు మహ్మద్ ఇబ్రహీం

సరూర్‌నగర్, జనవరి 28 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర శివార్లలో బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం మరో హత్య జరిగింది. మయన్మార్ (బర్మా) దేశానికి చెందిన ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం మయన్మార్‌కు చెందిన మహ్మద్ ఇబ్రహీం అనే యువకుడు 2017లో వచ్చి ప్రస్తుతం బాలాపూర్ పిఎస్ పరిధిలోని వాది-ఎ-సనాలో నివసిస్తున్నాడు. అయితే రెండు, మూడు రోజుల క్రితం ఇతని సెల్‌ఫోన్‌ను ఆసిఫ్ అనే మరో యువకుడు తీసుకున్న నేపథ్యంలో దాని విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఆదివారం జరిగిన గొడవ నేపథ్యంలో ఆసిఫ్ అతని మిత్రుడు ఖయ్యూంలు ఇబ్రహీంను కత్తితో పొడిచి పరారయ్యారు. దీంతో తీవ్ర గాయాలపాలైన ఇబ్రహీంను స్థానికులు ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య, రెండు నెలల బాబు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న బాలాపూర్ ఇన్స్‌పెక్టర్ వెంకట్‌రెడ్డి సంఘటనా ప్రాంతానికి చేరుకొని విచారణ జరిపారు. మహేశ్వరం ఎసిపి శ్రీనివాస్ సంఘటనా ప్రాంతాన్ని సందర్శించి నిందితులను అతి త్వరలో అదుపులోకి తీసుకుంటామని వెల్లడించారు. నిందితుడు ఆసిఫ్ గతంలో వేరే పి ఎస్ పరిధిలో జరిగిన ఓ హత్య కేసులో నిందితుడని పోలీసులు తెలిపారు. అయితే ఇటీవల కొన్ని రోజుల నుండి బాలాపూర్ పిఎస్ పరిధిలో వరుసగా హత్యలు జరుగుతుండడంతో స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, జనవరి 28, ప్రభాతవార్త:** విద్యుత్ ఉపకేంద్రాల్లో పరిధిలో నిర్వహణ, కరెంట్ తీగలపై చెట్లకొమ్మల తొలగింపు కారణం గా పలు గ్రామాలు, కాలనీల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నా రపల్లి ఏఇ వి.ప్రదీప్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పోచారం 33/11 కెవి ఉపకేంద్రం పరిధిలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని స్వర్ణగిరి కాలనీ, డాక్టర్స్ కాలనీ, మం సానీకాలనీ, శేషాద్రిఎన్‌క్లేవ్, పిజేఎస్‌కా లనీ, చౌదరి గూడ, వెంకట సాయినగర్ పేజ్-1, 2, సాయినగర్, వెంకటాపూర్‌లోని జోడిమెట్ల ఆరుం ధతి కాలనీ, పోచారం, ఇన్ఫోసిస్‌కాలనీ, సద్భావనాటౌన్‌షిప్, చైతన్యనగర్, అవని వెంచర్, శ్రీనివా సకాలనీ, సా ్వతి కన్‌స్ట్రక్షన్, సూర్య కన్‌స్ట్రక్షన్, అన్నా నగర్‌లో కరెంట్ మూడుగంటల పాటు ఉండదని పేర్కొన్నారు. సింగపూర్‌టౌన్‌షిప్ ఉపకేంద్రం 33/11 కెవి పరిధిలోని సింగాపూర్ టౌన్‌షిప్ 11కెవి పేజ్- 1 ఫీడర్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్ డి2, డి3, డి4, 24 నుంచి 35, సి1, సి2, సి3 బ్లాక్‌లలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఇ ప్రదీప్‌కుమార్ కోరారు.

## చౌదరిగూడలో ఆగని అక్రమ నిర్మాణాలు

**-అనుమతికి మించి భవనాల కట్టడాల పనులు**
**-ప్రజాప్రతినిధుల అండతో నిర్మాణదారులు**



వెంకటాద్రిటౌన్‌షిప్‌లో, చౌదరిగూడ రోడ్డులో అనుమతి లేకుండా నిర్మాణాలు చేస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, జనవరి 28, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా జరు గుతున్నాయి. అనుమతి లేకుండా నిర్మాణ పనులు జరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. అక్రమ నిర్మాణదారులకు ప్రజా ప్రతినిధుల అండదండలు ఉండటంతో పంచా యతీ కార్యదర్శి, సిబ్బంది చర్యలకు వెనుకాడుతున్నట్లు తెలుస్తోంది. చౌదరిగూడలో ప్రధానరోడ్డు పక్కన హెచ్‌ఎండిఏ, పంచాయతీల నుంచి ఏలాంటి అనుమతులు పొందకుండా గదులు నిర్మించి షెటర్లు వేసి దుకాణాలకు అద్దెకు ఇస్తున్నారు. ఎక్కడ నిర్మాణం జరిగినా ఒక వార్డు సభ్యుని సహకారం ఉండటంతో అక్రమ కట్టడాలు నిరా టంకంగా కొనసాగుతున్నాయి. వెంకటాద్రి టౌన్‌షిప్‌లోని వాణిజ్య సము దాయం గతంలో నిర్మించగా యాజమాని ఇప్పుడు పైన అనుమతి లేకుండా మరొక అంతస్తు నిర్మాణం చేస్తున్నారు. పలు కాలనీల్లో గతంలో అనుమతి పొందిన జిప్లస్‌టు భవనాలపై ఏలాంటి అనుమతి లేకుండా మరొక అంతస్తు, పెంట్‌హౌస్‌లను నిర్మిస్తున్నారని స్థానికులు అంటున్నారు. ప్రజాప్రతినిధులకు, సిబ్బందికి అక్రమ నిర్మాణాలు కాసుల వర్షం కురిపిస్తున్నాయనే ఆరోపణలు గుప్పుమం టున్నాయి. ఫిర్యాదులు వస్తే సిబ్బంది నామమాత్రం నోటీసులు జారీ చేసినట్లు చెబుతున్నా పనులు మాత్రం ఆగడం లేదని ఉన్నత స్థాయి అధికారులు విచారణ జరిపి ఇలాంటి కట్టడాలపై చర్యలు తీసుకో వాలని స్థానికులు కోరుతున్నారు.

## తపస్ 2024 క్యాలెండర్ ఆవిష్కరణ

**శంకర్‌పల్లి, జనవరి 28 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) శంకర్‌పల్లి మండల శాఖ క్యాలెండర్‌ను చేవెళ్ల మాజీ ఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో దేశభక్తి భావాలను పెంచే విధంగా మహనీయుల చిత్రపటాలతో క్యాలెండర్ రూపొందించారని తపస్ నాయకులను అభినందించారు. రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానాన్ని వెంటనే అమలు చేయాలని, ఉపాధ్యాయులకు పదోన్న తులు ఇచ్చి బదిలీలు చేయాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షుడు జంగయ్య, ప్రధాన కార్యదర్శి శీను, రాజేందర్, జంగయ్య, చంద్రశేఖర్, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, యాదయ్య, సామాజిక కార్యకర్త మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి

**కౌడిపల్లి ,జనవరి 28.ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రకటించిన విదంగా డిసెంబర్ 9 తారీఖు నాడు రైతుల రుణమాఫీ, రెండు లక్షలు ఏమైందని 50 రోజులకు పైగా కాలం గడుస్తున్నాప్పటికి రైతుభరోసా, రైతులకు బోనస్ రూపాయిలు ఇవ్వకుండా ప్రభుత్వం దాటవేస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం మండల పరిధిలోని రాయిలాపూర్ జాజితండాలోనూతనం గా నిర్మించిన పంచాయతీ భవనాలను ఆ మె మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్బంగా సర్పంచ్ కుర్మశేఖులు అధ్యక్షతన లో ఏర్పాటు చేసిన సమావేశంలో సునీతారెడ్డి మాట్లాడుతూ గడిచిన పది సంవత్స రాల్లో సర్పంచ్ లు గౌరవంగా గర్వంగా తలెత్తుకునే విదంగా అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాలలో చేశారని గుర్తు చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలోనే పల్లెల్లో అభివృద్ధి జరిగిందని కౌడిపల్లి మండలంలో కొత్తగా ఏర్పడ్డ అన్ని గ్రామ పంచాయతీలకు ఒక్క పంచాయతీ మినహా నూతన గ్రామ పంచాయతీలలో భవనాలు నిర్మించుకొని ప్రారంబించుకోవడం జరిగిందన్నారు. జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఎంపిపి రాజునాయక్,జడ్పిటిసీ కవితా అమర్‌సింగ్, రాయిలాపూర్ ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సారా రామాగౌడ్, ఎంపిటిసీ సారా స్వప్నకిషోర్‌గౌడ్,ఎంపిటిసీల ఫోరం అధ్యక్షులు గుంజరి ప్రవీణ్‌కుమార్,పిఆర్‌డిప్యూటీ ఈఈ పరమేశ్వర్,ఏఈ ప్రభాకర్, సర్పంచ్‌లు రమేశ్‌నాయక్,ఎల్లం, లావణ్య, మోహన్ పద్మ కిష్టయ్య, చంద్రశేఖర్‌గుప్త,సంజీవ్,తునికి ఆలయ కమిటీ డైరక్టర్ లు అంజాగౌడ్,దొంతుల దుర్గయ్య, సంతోష్ పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**శంకర్‌పల్లి, జనవరి 28 ప్రభాతవార్త:** వచ్చే నెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, రైతు సంఘం నాయకుడు ఏను గు మల్లారెడ్డి పిలుపునిచ్చారు. శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్‌లో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు హాజరై మా ట్లాడారు. బిజెపి మతోన్మాద, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం శంకర్‌పల్లి మం డల గ్రామ పంచాయతీ యూనియన్ నూతన సిఐటియు కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రాజు, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కోశాధికారిగా సుజాత, ఉపాధ్యక్షులుగా ప్రభాకర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చేవెళ్ల డివిజన్ నాయకులు నరసింహ, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



కార్మికుల సమావేశంలో పాల్గొన్న నాయకులు

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**కొల్చారం, జనవరి 28 ప్రభాతవార్త:**
కొల్చారం మండలంలో బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. మండలంలోని అంసానిపల్లి సర్పంచి మన్నె శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ మన్నె రాములు, ఉప సర్పంచి ఆంధ్ర దుర్గేష్, పార్టీ సీనియర్ నేతలు నాగేశ్వరరావులతో పాటు సుమారు వంద మంది బీఆర్ఎస్ పార్టీ నేతలు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కొల్చారం మండల అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, నియోజకవర్గ నాయకులు సుహాసిని, రవీందర్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోచేరారు. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను రాజిరెడ్డి కప్పారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో నర్సాపూర్ క్యాంపు కార్యాలయంలో అంసానిపల్లి గ్రామ సర్పంచి మన్నె శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇందులో పీఏసీఎస్ చైర్మన్ మన్నె రాములు, మాజీ ఎంపీటీసీ గొలుకుల నారాయణ, మాజీ సర్పంచి కొలుపుల లక్ష్మీ రాములు, మెదక్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆది నాగేశ్వరరావు, అంసానిపల్లి గ్రామ ఉప సర్పంచి ఆంధ్ర దుర్గేష్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనకాపల్లి గ్రామ మాజీసర్పంచి నాయకోట సత్యనారాయణరావు, మన్నె వెంకటేశం, పంబల యాదగిరి, బండ శ్రీనివాస్,దర్జి శ్రీనివాస్, సంఘముల శంకర్, పీఏసీఎస్ డైరెక్టర్ బోయిని జంగయ్య, గొల్ల అంజయ్య, ఎర్ర దుర్గయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు సోమన్నగారి రవీందర్‌గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు శ్రీనివాస్‌గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, చింతల కరుణాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి చందాపురం మధుసూదన్‌రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రం, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముగ్గల నర్సింలు, గొల్లపు యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఆంధ్ర రాము, కొంగోడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమార్‌గౌడ్, గంపల లక్ష్మీనారాయణ, అంసానిపల్లి మాజీ సర్పంచి చందర్, పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచి సువర్ణ రమేష్, మాజీ ఎంపీటీసీ రూపుల సంగప్ప, పెద్దఎతునతన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ నేతలకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆవుల రాజిరెడ్డి

# రవాణా సౌకర్యాలు లేక చదువులను అపేస్తున్న విద్యార్థులు

**కొండపాక, జనవరి 28, ప్రభాతవార్త**
ఆర్టీనరీ బస్సులులేక, ఉన్న ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపకపోవడంతో రవాణా సౌకర్యంలేక విద్యార్థులు రాక మూతపడనున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల. విద్య, రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆదరణ కోల్పోతున్న కొండపాక జూనియర్ కళాశాల ఉదంతం. గ్రామీణ ప్రాంతాల్లోఉన్న విద్యార్థులకు, పేద విద్యార్థులకు ఇంటర్ విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గతంలో మండలానికి ఒక జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగానే కొండపాక గ్రామ పరిధిలో రాజీవ్ రహదారిపై ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేశారు. దీంతో చుట్టు ప్రక్కల దాదాపు 20 గ్రామాల్లోని విద్యార్థులకు జూనియర్ కళాశాల అందుబాటులోకి వచ్చింది. కళాశాల ప్రారంభం నుండి ఇప్పటి వరకు బాగానే కొనసాగింది. ఈ కళాశాలలో అన్ని వసతులున్నా రవాణా సౌకర్యాలు లేక విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుండడంతో వచ్చే విద్య సంవత్సరం కళాశాల మూతపడే అవకాశాలున్నాయి. ఇప్పటివరకు ఉత్తమ పలితాలు సాధించి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యనందిస్తు అందుబాటులో ఉన్న కళాశాల ప్రస్తుతం రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు కలుగుతుండడంతో కళాశాల మూతపడే పరిసిత్తులు నెలకొన్నాయి. కళాశాలకు చుట్టు ప్రక్కల కొమురవెల్లి, చేర్యాల, కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లోని వివిధ గ్రామాల విద్యార్థులు ఇప్పటివరకు కళాశాలకు వచ్చేవారు. సిద్దిపేట నుండి కుకునూరుపల్లి వైపునకు ఆర్డీనరి బస్సులు లేక రెక్వెస్ట్‌గా ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో బస్సు తీసుకున్న విద్యార్థులు కళాశాలకు వచ్చేవారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాడ్డక నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామిమేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఇప్పటివరకు ఇక్కడ రెక్వెస్ట్‌గా పాసులున్న విద్యార్థుల కోసం ఎక్స్‌ప్రెస్ బస్సులను అపేవారు కాని ప్రస్తుత పరిస్థితిలో ఎక్స్‌ప్రెస్ బస్సులను ఆపకపోవడం, ఆర్డీనరి బస్సులు ఈ రూట్‌లో లేకపోవడంతో విద్యార్థులు కళాశాలకు హాజరు కావడం మానేస్తున్నారు. ఇప్పటికైన విద్య,రవాణా శాఖ అధికారులు స్పందించి విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని రాజీవ్ రహదారిపై కళాశాల పని వేళలకు అనుగుణంగా ఆర్డీనరీ బసు ్సలను నడపాల్సిన అవసరం ఎంతైన ఉంది.




కొండపాక ప్రభుత్వ జూనియర్ కళాశాల



బిఎస్ఆర్ టోర్నీ విజేత జట్టుకు కప్పును అందచేస్తున్న దృశ్యం

## క్రికెట్ టోర్నీ విజేతకు కప్పు

న్యాల్‌కల్, జనవరి 28, ప్రభాతవార్త: మండలంలోని బసంత్‌పూర్ గ్రామంలో గత 12 రోజులుగా కొనసాగుతున్న బిఎస్ఆర్ టౌర్నమెంట్ క్రికెట్ పోటీలు ఆదివారంతో ముగిసాయి. టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ విజేత జట్టుగా అమలాపూర్ జట్టు నిలిచింది. విజేత జట్టుకు 20 వేల రూపాయలతో పాటు కప్పును, రన్నర్ జట్టుకు 10వేల రూపాయలతో పాటు కప్‌ను అందించారు. కార్యక్రమంలో మండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కె నర్సింహారెడ్డి, శ్యామెల్, రేజింతల్ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ కల్బేమల్, అబ్బాస్ అలీ, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంభానికి ఆర్థిక సహాయం

**కొండపాక, జనవరి 28, ప్రబాతవార్త :**
గ్రామానికి చెందిన దుంపలపల్లి జయమ్మ అనారోగ్యంతో గతకొన్ని రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్ ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన సోదరుడు కొమ్ము మల్లేశం సహాకారంతో మృతురాలి కుటుంభానికి రూ॥ 5 వేల ఆర్థిక సహాయన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అపదలో ఉన్న వారిని అదుకోవడంలో అందరం ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అరె భాస్కర్, బొద్దుల తిరుపతి, పర్షరాములు తదితరులు పాల్గొన్నారు.



వాసవీ క్లబ్ అధ్యక్షుడుగా నియామక పత్రం అందిస్తున్న దృశ్యం

## వాసవీ క్లబ్ మండల అధ్యక్షుడిగా ఉప్పల రాజు

**కొండపాక, జనవరి 28, ప్రభాతవార్త :** ఉమ్మడి కొండపాక మండల వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం కుకునూరుపల్లి మండల కేంద్రం జరిగింది. ఈ సందర్బంగా అధ్యక్షుడుగా ఉప్పల రాజు, కార్యదర్శిగా వెముల శివప్రసాద్, కోశాదికారిగా కాపర్తి రాజులను నియమించారు. కార్యక్రమంలో గంప శ్రీనివాస్, వాసవి క్లబ్ గవర్నర్ భానురి నర్సింలు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కాచం నవీన్, వరి ్గంగ్ ప్రెసిడెంట్ ఉప్పల పాండురంగం, వాసవి క్లబ్ రీజినల్ చైర్మన్ మంకాల శ్రీనివాస్, గంగిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుని కుటంబానికి మైనంపల్లి పరామర్శ

**చిన్నశంకరంపేట, జనవరి 27, ప్రభాతవార్త:**
చిన్నశంకరంపేట పట్టణానికి చెందిన ఎబిఎన్ పాత్రికేయులు జాల శ్యామ్ మనోహర్ తల్లి జాల పద్మాబాయి శనివారం మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న మెదక్,మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదివారం నాడు బాదిత కుటుంబసభ్యులను కలిసి పరామర్శించారు. మాజీ ఎంపీపీ పండరిగౌడ్, అరుణ ప్రభాకర్, మాజీ ఏఎంసీ చైర్మన్ గంగా నరేందర్ నాయకులు పాల్గోన్నారు.

# గారడీ మాటలతోనే పబ్బం గడుపుతున్న కాంగ్రెస్

**గజ్వేల్, జనవరి 28 (ప్రభాతవార్త):**
గజ్వేల్ నియోజకవర్గంలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌ల పదవీకాలం పూర్తికానున్న సందర్భంగా మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి నియోజకవర్గంలో ఉన్న సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లను శాలువాతో సత్కరించి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు సహకారంతో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేసి ఉత్తమ సేవలు అందించిన ఘనత సర్పంచ్‌లదే అని కొనియాడారు. సర్పంచ్‌లు సైతం కరోనా కష్టకాలంలో గ్రామ ప్రజలకు ఎంతో సేవ చేశారని గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు సహకారంతో గ్రామాలను అన్ని రంగాలలో అన్ని హంగులతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసిన సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో మాజీ సిఎం కెసిఆర్ గజ్వేల్ నియోజకవర్గంలో కొండపోచమ్మ, మల్లన్నసాగర్, అగ్రికల్చర్ యూనివర్సిటీ, ఫారెస్ట్ కళాశాల, ఎడ్యుకేషన్‌హబ్, ప్రతి మండలానికి సమీకృత పరిపాలన భవనాలు, గజ్వేల్‌లో అన్ని కులసంఘాల భవనాలు, నూతన గ్రామపంచాయతీలు, ప్రతి ఇంటికి తాగునీరు, వ్యవసాయానికి సాగునీరు, 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుబీమా వంటి సంక్షేమ ఫలాలను అవినీతి లేకుండా అందించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలను మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిందని, వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. 60 రోజులు గడిచినా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేకపోయిందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. సర్పంచ్‌ల, ఉపసర్పంచ్‌ల సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, మాజీ హౌజింగ్ కార్పోరేషన్ చైర్మన్ మడుపు భూంరెడ్డి, గజ్వేల్ ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, వివిధ మండలాల జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, పిఏసిఎస్ చైర్మన్లు, మాజీ ఆత్మకమిటీ చైర్మన్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

**మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**



సర్పంచ్‌లను సన్మానిస్తున్న మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



మద్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

## చిల్వేర్‌లో బెల్టు షాపులై టాస్క్‌ఫోర్స్ దాడులు

**భారీగా మద్యం పట్టివేత**

**అల్లాదుర్గం, జనవరి 28, ప్రభాతవార్త :** మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం చిల్వేర్‌లో అక్రమంగా 161 జాతీయ రహదారి పక్కన బెల్ట్ షాపులో మద్యాన్ని విక్రయిస్తున్న విషయాన్ని తెలుసుకున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు ఆకస్మిక దాడులు జరిపి భారీ మద్యాన్ని పట్టుకున్నారు. ఆదివారం సాయంత్రం ఓ బెల్ట్ షాపులో అధికారులు తనిఖీ చేయగా లక్షకు పైగా విలువచేసే భారీ మద్యాన్ని పట్టుకుని స్వాధీనం చేసుకుని అల్లాదుర్గం పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి బెల్ట్ షాపు నిర్వహిస్తున్న శివ అనే యువకుడినిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు అల్లాదుర్గం ఎస్సై ప్రవీణ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**పాపన్నపేట, జనవరి 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పొడిచాన్‌పల్లి గ్రామ శివారులో మంజీర నదిలో గుర్తు తెలియని వ్యక్తి శవం (60-65 సంవత్సరాలు) గుర్తించినట్లు ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... చేపట వేటకు మంజీరాలోకి వెళ్లి ప్రమాదావశాస్తు మృతి చెంది ఉంటాడని అనుమానిస్తున్నామన్నారు. మృతుడి వివరాలు తెలిస్తే పోలీసు ఠాణాకు సమాచారం అందించాలని ఎసై మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

## మీ కష్టంలో తోడుంటా : ఎమ్మెల్యే మైనంపల్లి

**చిన్నశంకరంపేట, జనవరి 27,ప్రభాతవార్త:**
ప్రతి కష్టంలో ప్రజలకు తోడుంటానని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తానని ఎమ్మెల్యే రోహిత్‌రావు అన్నారు. ఆదివారం నాడు మండల పరిధిలోని తుర్కల మాందాపూర్, రుద్రారంలో నూతన గ్రామ పంచాయతీ భవనాలు, గవ్వలపల్లిలో హోలియా దాసరి, యూత్ భవనాలు, మల్లుపల్లిలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ, గెరిల్లా తండాలో సీసీ రోడ్లు, చిన్నశంకరంపేటలో నూతన కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామిని నేరవేర్చే బాధ్యత మాదే అన్నారు. ప్రజా పాలన ద్వారా ప్రజల ముందకే పాలన తెస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యేలు వారి ఆస్తులను పెంచుకోవడంలో తీరిక లేకుండా గడపారన్నారు. ఎక్కడా ప్రాజెక్టులను కట్టినా నాణ్యత లేదన్నారు. బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రజల అభివృద్ధికి అడ్డుపడితే ప్రజలే బొంద పెడుతారన్నారు. పట్టణ సర్పంచి రాజిరెడ్డి కృషితోనే చిన్నశంకరంపేటలో కళ్యాణ మండపం నిర్మాణం సాధ్యమయిందన్నారు. పట్టణ సర్పంచి రాజిరెడ్డి మాట్లాడుతూ నూతన కళ్యాణ మండపాన్ని 1.70 లక్షలతో నిర్మించామని, రాధాస్టీల్ పరిశ్రమ చైర్మన్ సునీల్ శరఫ్ 1.20 కోట్లు ఇవ్వగా, గ్రామ పంచాయతీ నిధుల ద్వారా 20 లక్షలు, ఇతర దాతల ద్వారా 30 లక్షలు మొత్తం 1 కోటి 70 లక్షల నిధులను సేకరించి పట్టణ ప్రజలకలను సాకారం చేసినట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధి విషయంలో ఎన్ని అడ్డంకులు సృష్టించి అన్నింటిని దాటుకుంటూ అభివృద్ధి చేశామన్నారు. నా వెంట ఎల్లప్పుడు సహకరించిన యువజన సంఘాలకు, పట్టణ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాధా స్టీల్ పరిశ్రమ చైర్మన్ సునిల్ శరాఫ్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి విషయంలో తన వంతు సహాకారం ఎల్లప్పుడు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాధా స్టీల్ పరిశ్రమ మేనేజర్ ప్రతాప్ అగర్వాల్, సర్పంచులు రాజిరెడ్డి, లక్ష్మణ్, మంగాదేవి, బిక్షపతిగౌడ్, లక్ష్మీశంకరయ్య,ఎంపీటీసీ శివకుమార్, నాయకులు శ్రీమన్నారాయణరెడ్డి,గంగా నరేందర్,యాదవరావు, రంగారావు, సురెందర్ నాయక్, మాజీ ఎంపీపీ అరుణ, న్యాయవాదులు జీవన్‌రావు, జనార్థన్‌రెడ్డి, ఆకుల శ్రీనివాస్,బాలయ్య, చంద్రారెడ్డి, సిద్దిరాములు,నాయకు లు సురేందర్ నాయక్, పెంటయ్య, రాజశేఖర్‌రెడ్డి, ఉప సర్పంచి జీవన్, బాబు, పెంటయ్య, రాధాకిషన్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ పరిశ్రమ యజమానులు పాల్గోన్నారు.

# యువకులకు కుచ్చు టోపి పెట్టిన సైబర్ నేరగాళ్ళు

**రూ.1 లక్షా 60 వేలు పోగొట్టుకున్న యువకులు**

**పెద్దేముల్, జనవరి 28, ప్రభాతవార్త:** పేస్ బుక్‌లో వచ్చిన ఓ అడ్వర్టైజ్‌మెం టుతో ఓ వ్యక్తి ఇద్దరు వ్యక్తులను నమ్మించి కుచ్చు టోపి పెట్టెసాడు. ఆన్‌లైన్ మోసాన్ని ఆలస్యంగా గమనించిన యువకులు రూ.1 లక్షా 60 వేలు నగదును పోగోట్టుకున్నాడు, పెద్దేముల్ మండలంలో చోటుచేసుకున్న ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పెద్దేముల్ ఎస్ఐ కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం. మండలం పరిధిలోని మారెపల్లితాండాకు చెందినబి.ప్రవీన్ కుమార్, మన్‌సాన్‌పల్లితాండాకు చెందిన శ్రీనులు తమ వ్యాపారం కోసం నెల రోజుల క్రితం శ్రీను రూ.22 లక్షలతో ఓ డిజేను కొన్నారు.విద్యుత్ లేకుండా డీజేను నడపడానికి ఓ పెద్ద జనరేటర్ అవసరం కావడంతో దాని కోసం ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పేస్‌బుక్‌లో రూ. 1 లక్షా 60వేలు జనరేటర్ పూనేలో లభిస్తుందని అడ్వర్టైజ్‌మెంటును చూసి అందులో ఉన్న సెల్ నెంబర్ 9832264197కు కాల్ చేశారు. పూనేకు చెందిన మనీష్ రమాకాంత్ దుర్వే అనే పేరు వ్యక్తితో జనరేటర్ మొత్తానికి రూ. 1 లక్షా 80వలకు బేరం కుదుర్చుకున్నాడు. మొదటగా రూ. 5 వేలు, తదుపరి రూ. 1 లక్షా 55 వేలు రూపాయిలను మనీష్ రమాకాంత్ దుర్వే పేరిట ఉన్న ఫోన్ పే, గూగుల్ పే ద్వారా పంపించారు. జనరేటర్‌ను ఓ ప్రైవేటు వాహనంలో పంపిస్తున్నాని, వాహనం బయలుదేరిందని రెండు రోజుల్లో వస్తుం దని శ్రీను, ప్రవీన్‌లను నమ్మించారు. అప్పటికి అనుమానం రావడంతో ప్రవీన్,శ్రీనులు తమ బందువుల ద్వారా సదరు వ్యక్తి పంపించిన చిరునామాను విచారణ చేయించారు. దీంతో అక్కడ జనరేటర్ దుకాణం లేదు, జనరేటర్ లేదు, కేవలం రింగు రొడ్డు మాత్రమే ఉందని బందువులు గుర్తించి చెప్పారు. మళ్ళి మనీష్ రమాకాంత్ దుర్వేకు ఫోన్ చేయగా ఈ నెల 26వ తేది మిగతా డబ్బులు పంపించండి జనరేటర్‌ను పంపిస్తానని, లేదంటే మీ డబ్బులు మీకు ఇస్తానని మళ్ళి నమ్మించాడు. దీంతో తాము మోసపోయామని గ్రహించిన యువకులు 1903కు ఆన్‌లైన్‌లో పిర్యాదు చేసి తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. సైబర్ క్రైమ్ పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారని,పేస్‌బుక్ పేక్ ఐడిలను నమ్మి మోసపోవద్దని ఎస్ఐ కాశీనాథ్ తెలిపారు.

## క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలి

**బుయ్యని సరళ శ్రీనివాస్‌రెడ్డి**

**పెద్దేముల్, జనవరి 28, ప్రభాతవార్త:** క్రీడల్లో గెలుపోటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని చాటాలని బుయ్యని సరళ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండలంలో గత పదిహేను రోజులుగా నిర్వహిస్తున్న బిఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంటు ఫైనల్ మ్యాచ్ బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా బుయ్యని సరళ శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సరళ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిం చేందుకు తాను ఎల్లప్పుడు ముందుం టానని అన్నారు. మొదటి బహుమతి తట్టెపల్లికి, రెండవ బహుమతి నాగులపల్లి క్రీడాకారులకు ఆమే అందజేశారు. కాంగ్రెస్ నాయకులు శేఖర్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





వరసిద్ధి వినాయకుడు, ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం

## నేడు వరసిద్ధి వినాయక 224 జయంత్యోత్సవాలు

**-హాజరుకానున్న ఎంపి, ఎమ్మెల్యే, మాజీ ఎంపి**

**న్యాల్‌కల్, జనవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని హద్నూర్ గ్రామ శివారులోని శ్రీవరసిద్ధి వినాయక ఆలయ 224వ జయంతోత్సవాలకు స్వయంభూ వరసిద్ధివినాయకుడు ముస్తాబయ్యాడు. ఈనెల 29న ఆలయ వార్షికోత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని రంగులతో ముస్తాబు చేసి మామిడి తోరణాలతో అలంకరించారు. జయంతోత్సవాలకు తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని వరసిద్ధి వినాయకుడిని దర్శించుకుంటారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం 9.30 గంటలకు విశేష అభిషేక పూజాకార్యక్రమం, 11 గంటలకు ముఖ్యదేవత స్థాపన పూజ, 12 గంటలకు గణేశ మూలమంత్ర హవనం (హోమాలు), మధ్యాహనం 1 గంటలకు పూర్ణాహుతి, మంగళ హారతి, భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని బ్రాహ్మణ పురోహితులు పునీత్ దీక్షిత్ పేర్కొన్నారు. జయంతోత్సవాలకు ప్రముఖులు హాజరవుతున్నందున ఆలయ కమిటి బాధ్యులు తగు ఏర్పాట్లు చేస్తున్నారు.

### ఆలయ కమిటీ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ

**మనూర్, జనవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని బోరంగ గ్రామంలో కొలువుండి భక్తులచే నిత్యపూజలందుకుంటున్న నల్ల పోచమ్మ ఆలయ కమిటీ ఏర్పాటుకు దేవదాయ, ధర్మాదాయ శాఖ నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఈఓ మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గత భక్తులు నోటిఫికేషన్ జారీ నుంచి 20 రోజుల లోపు హైద్రాబాద్‌లోని ఎండోమెంట్ కార్యాలయంలో ధరఖాస్తులు చేసుకోవాలని ఇఓ మోహన్‌రెడ్డి సూచించారు.

### మెటల్‌కుంటలో మురుగు కాల్వల నిర్మాణానికి శ్రీకారం



మురుగుకాల్వల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న సర్పంచ్ పీటర్ రాజు

**న్యాల్‌కల్, జనవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని మెటల్‌కుంట గ్రామంలోని బిసికాలనీలో జిల్లా పరషత్ నిధులతో మురుగు కాల్వల నిర్మాణానికి ఆదివారం సర్పంచ్, మండల సర్పంచులఫోరం ఉపాధ్యక్షుడు పీటర్ రాజు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా 5 సంవత్సరాలు పలు అభివృద్ది పనులు గ్రామంలో నిర్వహించినట్లు సర్పంచ్ పీటర్‌రాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు, నాయకులు ప్రవీణ్, ఇసాక్‌షరీఫ్ రాజురెడ్డి, బేలూర్ పాండు రంగారెడ్డి, వెంకటేశ్, సంజీవ్, రమేష్, షఫీ, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

### శ్యాంరావుపాటిల్‌కు సన్మానం



శ్యాంరావును సన్మానిస్తున్న రాజయోగి ఆశ్రమ పీఠాధిపతి

**ఝరాసంగం, జనవరి 28, ప్రభాతవార్త:** హిందూ సాంప్రదాయాల పురోగతికి సేవలు అందిస్తున్న బర్దీపూర్ గ్రామానికి చెందిన పట్లోళ్ల శ్యాంరావుపాటిల్ ప్రముఖులతో ఆదివారం సన్మానం అందుకున్నారు. జిల్లాలోని 326 గ్రామాల్లో హనుమాన్ చాలీసా చదవాలని ఫ్లెక్సీలు కట్టించడం, అయోధ్యలో శ్రీబలరాముడి ప్రాణప్రతిష్టను పురస్కరించుకుని 100 గ్రామాల్లో జై శ్రీరామ్ నామాన్ని ఇండ్ల గోడలకు పెయింట్ చేయించడంతో (శివశక్తి గ్రూప్ సహకారంతో) జహీరాబాద్ పట్టణ శివారులోని రాజయోగ ఆశ్రమ పీఠాధిపతి రాచయ్యస్వామి శ్యాంరావుపాటిల్‌ను శాలువా సన్మానించి అభినందించారు. ప్రతి ఒక్కరూ నిత్యం హనుమాన్ చాలీసాను పారాయణం చేయాలని, ఆలయాల్లో చిన్నారులతో వారానికి ఒకమారైన హనుమాన్ చాలీసా పారాయడం చేసేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని శ్యాంరావు పేర్కొన్నారు. జిల్లాలోని పలు గ్రామాల్లో హనుమాన్ చాలీసా పారాయణం కొనసాగుతున్నట్లు శ్యాంరావు గుర్తు చేశారు.

## సిఐగా బాధ్యతలు స్వీకరించిన రవి

**జహీరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణ సిఐగా రవి శనివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. పోలీసు ఠాణాకు చేరుకున్న రవిని ఎస్ఐ శ్రీకాంత్, పోలీసు సిబ్బంది స్వాగతంపలికి శుభాకాంక్షలు తెలి పారు. సంగారెడ్డి సిసిఐ నుంచి జహీరాబాద్ పట్టణ సిఐగా బదిలీ అయిన విషయం పాఠకులకు విధితమే. ఇంతవరకు సిఐగా సేవలు అందించిన బి.రాజు హైదరాబాద్ ఐజి కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఐజి ఉత్తర్వులు జారీ చేశారు.

**1న జరిగే మెదక్ పార్లమెంట్ సన్నాహక సమావేశానికి...**

### బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలి

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 28, ప్రభాతవార్త :** ఫిబ్రవరి 1వ తేదీన రామాయంపేటలో నిర్వహించే మెదక్ పార్లమెంట్ సన్నాహక సమావేశానికి భారతీయ జనతా పార్టీ జిల్లా, రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం రామాయంపేట, నిజాంపేట మండల బిజెపి విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే మెదక్ పార్లమెంట్ ఎన్నికల కోసం ఫిబ్రవరి 1న ఉదయం 9 గంటలకు రామాయంపేటలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుబ్బాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధవనేని రఘునందన్ రావు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కావున బిజెపి కార్యకర్తలు, జిల్లా మరియు రాష్ట్ర నాయకులు, సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు పెద్దఎత్తున పాల్గొనాలని వారు కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానప్పగారి సుధాకర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చిమ్మనమేల శ్రీనివాస్, రామాయంపేట పట్టణ అధ్యక్షులు జంగంపల్లి శంకర్‌గౌడ్, మండల అధ్యక్షులు బానప్పగారి దయానందరెడ్డి, పార్టీ నాయకులు వెల్ముల సిద్దరాములు, నవాత్ రాజేంద్రప్రసాద్, తీగల శ్రీనివాస్ గౌడ్, నెల్లూరి దాస్, వెల్ముల రమేష్, చింతల శేఖర్, బక్కయ్యగారి యాదగిరి, జిల్లా నాయకులు సతీష్, రంగయ్య, కార్తిక్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి నాయకులు





శ్రీచిత్తారమ్మదేవికి శాంతి కళ్యాణం జరుపుతున్న పండితులు, అమ్మవారికి పుస్తెలు, మెట్టెలు సమర్పిస్తున్న మాజీ ఏఎంసీ చైర్మన్ సరాఫ్ యాదగిరి దంపతులు

# అంగరంగవైభవంగా శ్రీచిత్తారమ్మదేవి కళ్యాణమహోత్సవం

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 28, ప్రభాతవార్త :** శ్రీ చిత్తారమ్మదేవి శాంతి కళ్యాణమహోత్సవం వేదపండితులు వేదమంత్రాలు వల్లిస్తుండగా....సన్నాయి భాజాల ధ్వనులు మోగుతుండగా....భక్తులు భక్తిపారవశ్యంలో మునిగితేలుతుండగా.. కనుల పండుగగా... అంగరంగ వైభవంగా... చూడముచ్చటగా జరిగింది. రామాయంపేట మున్సిపాలిటీలోని సగర సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీచిత్తారమ్మదేవి జాతర ఉత్సవాలలో భాగంగా మూడవరోజు ఆదివారం అమ్మవారికి శాంతికళ్యాణం జరిపించారు. పూజారి జొన్నోజు నాగరాజుచార్యుల పర్యవేక్షణలో వేదపండితులు అమ్మవారికి శాస్రోక్తంగా శాంతికళ్యాణం జరిపించారు. అనంతరం పట్టణంలోని ప్రజలు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించుకున్నారు. ఉదయం నిత్యపూజలతో ప్రారంభమై ఎదుర్కోలు, పుస్తెలు, మెట్టెల ఊరేగింపు అనంతరం దేవాలయం ప్రాంగణంలో అమ్మవారికి కళ్యాణం జరిపించారు. సాయంత్రం సగర సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు ఎంతో ఘనంగా నిర్వహించారు. డప్పుచప్పుళ్లు...పోతరాజుల విన్యాసాలు.... డిజె సౌండ్స్ నడుమ యువకుల నృత్యాలు...కేరింతలతో బోనాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అంతేకాకుండా ఫలారం బండితో పాటు ఊరేగించిన తొట్టెలను, అమ్మవారికి సమర్పించారు. సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన బోనాల ఊరేగింపు రాత్రి 9 గంటల దాకా కొనసాగింది. ఈ కార్యక్రమంలో సగరసంఘం పెద్దలు, యువకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కాగా ప్రతి యేడుజరిగే ఆనవాయితి ప్రకారం రామాయంపేట మాజీ ఏఎంసీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి దంపతులు అమ్మవారికి పుస్తెమెట్టెలను సమర్పించారు.



సర్టిఫికెట్లు పొందిన అసిస్టెంట్ యోగా టీచర్ల దృశ్యం

## ఆరోగ్య పరిరక్షణకు యోగా కీలకం

**భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ పతంజలియోగా జిల్లా అధ్యక్షుడు రంగాచారి**

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

ఆరోగ్య పరిరక్షణకు యోగా కీలకమని భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ పతంజలి యోగా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రంగాచారి అన్నారు. ఆదివారం భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ పతంజలియోగా ఆధ్వర్యంలో అసిస్టెంట్ యోగా టీచర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న కాసోజు శ్రీనివాస్, గోపిశెట్టి భిక్షపతి, దేవేందర్ గౌడ్, కృష్ణమూర్తి, బొజ్జ అశోక్, నగేష్‌లకు జిల్లా కేంద్రంలోని ఎన్‌జివో భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో యువ భారత్ జిల్లా అధ్యక్షులు మనోహర్‌తో కలసివారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ పతంజలి యోగా సభ్యులు మల్లేశం, శ్రీను, శ్రీహరి, కనకరాజు, రవి పాల్గొన్నారు.

### వితంతువులకు, వికలాంగులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

**హుస్నాబాద్, జనవరి 28, ప్రభాతవార్త :** ఆపన్నులకు అండగా బాల వికాస స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు బాలక్క నిలుస్తోందని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, బాలవికాస వాటర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేడం లింగమూర్తిలు అన్నారు. ఆదివారం పట్టణంలోని తిరుమల గార్డెన్‌లో బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో వితంతులకు, వికలాంగులకు చీరలు, టవళ్లు, బ్యాగులు, పెన్నులు నిత్యావసర సరుకులతో కూడిన కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన వారు మాట్లాడుతూ బాలక్క లండన్‌లో స్థిరపడ్డప్పటికి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందించగల విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ రవిందర్,వాటర్ ఫెడరేషన్ సభ్యులు బంక చందు,వెన్న రాజు,మాడిశెట్టి శ్రీధర్,సంస్థ కోఆర్డినేటర్లు,ప్రతినిధులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### ఝరాసంగంలో క్రికెట్ టోర్నమెంట్



ఉజ్వల్ రెడ్డి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఉజ్వల్‌రెడ్డి

**ఝరాసంగం, జనవరి 28, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆదివారం ఉజ్వల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఉజ్వల్‌రెడ్డి ప్రారంభించారు. టోర్నమెంట్‌లో విజయం సాధించిన జట్టుకు 50 వేల, రన్నర్ జట్టుకు 30 వేల రూపాయలతో పాటు కప్పులను అందచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఉదయ్‌శంకర్ పాటిల్, కోహీర్ మండల అధ్యక్షులు రామలింగారెడ్డి, నాయకులు గొల్ల భాస్కర్, హుగ్గెల్లి రాములు, సంగన్న, మారుతిరావు పాటిల్, సంగ్రామ్‌పాటిల్, అష్రఫ్‌అలీ, నరేష్‌గౌడ్, లియాఖత్‌అలీ, శ్రీకాంత్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, అన్సర్, షకీల్ ఆహ్మద్, రాజేందర్‌సింగ్, టోర్నీ నిర్వాహకులు రవుఫ్, మతిన్, ఫక్రుద్దిన్, ఇస్ రాహుల్, ఇస్మాయిల్, మోహన్ పాల్గొన్నారు.

### ఆసుపత్రి సమస్యలను పరిష్కరించాలి

**నాగల్‌గిద్ద, జనవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని కరస్‌గుత్తి గ్రామంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ అనురాధ ఆదివారం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డిని కలుసకుని ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వివరించారు. ఆసుపత్రిలో విద్యుత్ సమస్యతో పాటు పాట్లు పడాల్సి వస్తోందని పేర్కొన్నారు. సూపరిండెంట్ సూచించిన సమస్యను పక్షం రోజుఏల్లో తీరుస్తామని ఎమ్మెల్యే హామిచేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ గురుస్వామి, దర్శనం పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన ఆసుపత్రి సూపరింటెండెంట్ అనురాధ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

### ప్రజలకు అవినీతి రహిత పాలన అందిస్తాం : ఎమ్మెల్యే

**మెదక్ అర్బన్, జనవరి28 ప్రభాతవార్త:** ప్రజలకు అవినీతి రహిత పాలన అందిస్తామని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మెదక్ పట్టణాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతామని, త్వరలో సీసీ రోడ్లు వేయిస్తామని, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేస్తామని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తామన్నారు. నూతనం ప్రభుత్వం ఏర్పడి నెలరోజులు కాకముందే ప్రతిపక్షాలు విమర్శించడం సిగ్గుచేటన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీ స్థానాన్ని ఖచ్చితంగా కైవసం చేసుకుంటామన్నారు. అంతకుముందు కాంగ్రెస్ నాయకులు జీవన్‌రావు, సురేందర్‌గౌడ్‌లు మాట్లాడుతూ హరీష్‌రావుకు మెదక్‌లో ఏం పని అని ప్రశ్నించారు. మెదక్ అభివృద్ధిని హరీష్‌రావు అడ్డుకున్నారని,అందుకే ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పారన్నారు. కేసీఆర్ 2014లో ప్రకటించిన ఏడుపాయలకు 100 కోట్ల నిధులు కాగితాలకే పరిమితమయ్యాయని, పది సంవత్సరాలుగా అప్పటి మంత్రి, ఎమ్మెల్యే ఏంచేశారని ప్రశ్నించారు. బహిరంగ చర్చకు వస్తారా అని సవాల్ విసిరారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

### సహజ యోగ ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

**హవేళిఘనపూర్,జనవరి 27,ప్రభాతవార్త:** మండలలో ఆదివారం నాడు బుర్గుపల్లి గ్రామంలో మాత నిర్మలాదేవి సహజ యోగ పరిచయ కార్యక్రమం జిల్లా కొ-ఆర్డినేటర్ మొగులప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్టేట్ కో-ఆర్డినేటర్ రామక్రిష్ణ హజరై సహజ యోగ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజ యోగ ధ్యానపరిచయం చాలా మందికి క్లుప్తంగా తెలువదని, దానివల్ల ఉపయోగపడే మనిషి అలవాట్లు ఆచరణాలు విలువైన పరిధిలో మారుతాయని, శాంతి మరియు ఆనందం పొందడానికి అతి సులువైన పద్దతి నిత్య సాధన ద్వారా సమస్యల జీవనము మరియు సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చన్నారు. అనేక వ్యాధులకు కారణం అవుతున్న మానసిక ఒత్తిడి నుండి విముక్తి కలుగటానికి జ్ఞాపకశక్తి ఏకాగ్రత మనోధైర్యం మెరుగుపడుతుందని, తద్వారా వ్యక్తి వికాసానికి తోడ్పడుతూ ముఖ్యంగా విద్యార్థులు ఒత్తిడి నుండి దూరమవుతారన్నారు. ఆత్మ విశ్వాసం మరియు సంభాషణ నైపుణ్యం పెరుగుతుందని కుటుంబ సామాజిక సంబంధాలతో సామార్థ్యాన్ని మెరుపరుస్తుందని, క్రమం తప్పకుండా ధ్యానం చేయడం వల్ల ప్రతికూల మరియు చెడు అలవాట్ల నుండి విముక్తి పొందవచ్చని సానుకూల పద్దతి అభివృద్ధి చేసుకొవచ్చన్నారు. ప్రజలు గ్రామాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించి ఒకరికి సహజ యోగ పద్దతిని అలవాటు చేసుకోవాలని కోరారు. సహజ యోగం పూర్తిగా అలవాటు అయితే మనిషి ఆయుష్షు పెరుగుతుందని, దీనికి సాక్ష్యం మాత నిర్మలాదేవి స్వరూపమే అని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆచరించి సహజ ధ్యాన యోగ కార్యక్రమాలను అలవర్చుకోవాలని తెలిపారు. బూర్గుపల్లిలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బూర్గుపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి పెద్ద సిద్దిరాములు, పాప సంతోష్ కుమార్, నిర్మాలాదేవి భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### కరాటేలో అత్యుత్తమ ప్రతిభ

**చిన్నశంకరంపేట, జనవరి 27,ప్రభాతవార్త:** కరాటేలో చిన్నశంకరంపేట మండలం మిర్జాపల్లి జడ్పీ ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఆదివారం ఎల్బి స్టేడియంలో నకయామ చోటాఖాన్ కరాటే వారి ఆధ్వర్యం సెకండ్ ఇంటర్‌నేషనల్‌లో ఓపెన్ ఇన్విటేషన్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్ 2024ను నిర్వహించగా విద్యార్థినిలు అంజలి, నిహారిక, రేణుక, ప్రసన్న, కృతిక, నీరజ, దీపిక, తేజశ్రీలు కరాటే పోటీల్లో పాల్గొన్నారని, హెచ్ఎం పుష్పవేణి తెలిపారు. అందులో ఆరుగురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఆరు బంగారు పతకాలు, ఒక రజిత పతకాన్ని సాధించారు. విజేతలకు సినినటుడు సుమన్ పతకాలను అందించినట్లు ఆమె తెలిపారు. విద్యార్థినిలకు శిక్షణ అందించిన కిషన్‌ను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.




కరాటేలో విజేతలుగా నిలిచిన మిర్జాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

# గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి

**-జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి ఇన్‌చార్జి, ఎమ్మెల్యే**

**పుల్కల్, జనవరి 28, ప్రభాతవార్త:** గ్రామ స్థాయి నుంచి భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయాలని, కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకోవాలని జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి ఇంచార్జి, వెంకట రమణారెడ్డి అన్నారు. ఆదివారం ఉమ్మడి పుల్కల్ మండలాల బిజెపి నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం వేరువేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలను పటిష్టం చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న కమిటీలను పూర్తి చేసి పార్లమెంట్ ఎన్నకలకు సిద్దంగా ఉండాలని పిలుపు నిచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మరో మారు బిజెపి అధికారంలోకి వచ్చేలా కార్యకర్తలు తమ వంతు కృషి చేయాలన్నారు. 10 పార్లమెంట్ స్థానాల్లో విజయేలక్ష్యంగా పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు అనంత రామకులకర్ణి, ఒడెల మాణిక్‌రావు జహీరాబాద్ పార్లమెంట్ ప్రభారీ బద్దం మహిపాల్‌రెడ్డి, అందోలు అసెంబ్లి కన్వీనర్ మఠం చంద్రశేఖర్, జిల్లా నాయకులు ఏ వెంకట నర్సింహారెడ్డి, మండల అధ్యక్షులు పండరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## బిఆర్ఎస్ వెంట కాదు.. అభివృద్ధి వెంట పడతాం

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

కాంగ్రెస్ మాట ఇచ్చి వెనక్కు తీసుకోదని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలసమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేయకుంటే కాంగ్రెస్ పార్టీ వెంటపడతామని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావుతో పాటు బిఆర్ఎస్ నాయకులు అనాలోచిత మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ అవినీతిని త్వరలోనే బయటకు తీస్తుందన్నారు.ప్రస్తుతం రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటపడుతుందన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణ ఇస్తామని మాట ఇచ్చి రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీనే ఇచ్చిందని గుర్తు చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకో లేక పోతున్నారన్నారు. ఇక త్రీఫేస్ విద్యుత్ విషయానికి వస్తే రైతులను అయోమయానికి గురిచేస్తున్నారని విద్యుత్ విషయంలో చేతనైతే బహిరంగ చర్చకు రావాలన్నారు.బిఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు ప్రజలు నమ్మవద్దని ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతుందన్నారు. కార్యక్రమంలో గయాజుద్దిన్, రాకేష్, సంపత్, రాకేష్‌రెడ్డి, రాకేష్‌యాదవ్, రాకేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### చాల్కిలో ఎన్ఎస్ సా మిల్ ప్రారంభం

**న్యాల్‌కల్, జనవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని చాల్కి గ్రామంలో ఏర్పాటుచేసిన ఎన్ఎస్ సామిల్‌ను జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డితో కలిసి ఆదివారం ప్రారంభించారు. మారు మూల గ్రామంలో సా మిల్‌ను ఏర్పాటు చేసిన ఖదీర్‌కు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు అభినందించి ముబారక్ తెలిపారు.కార్యక్రమానికి హాజరైన అతిథులకు సా మిల్ నిర్వాహకులు ఖదీర్ శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మున్నూర్ రవీందర్, మాజీ జడ్పీటిసి సభ్యులు బ్యాత చంద్రప్ప, రత్నాపూర్ మాజీ సర్పంచ్ ధన్‌రాజ్, బిఆర్ఎస్ నాయకులు పాండురంగారావు పాటిల్, బస్వరాజ్ పాటిల్, మల్లికార్జున్, జనార్ధన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, భూమ్‌రెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలల్లో అభికృతి చేయడమే మెడ్వన్ లక్ష్యం

**సంగారెడ్డి టౌన్, జనవరి 28, ప్రభాతవార్త:** పార్కర్ హానీఫెని సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో అభికృతి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు మెడ్వన్ సంస్థ డైరెక్టర్ హెచ్ మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. సంగారెడ్డిలో మోడల్ స్కూల్ కాన్సెప్ట్‌తో 13 పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిసోర్స్‌పర్సన్ నటరాజన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేత చేయటానికి మెడ్వన్ స్వచ్ఛంద సంస్థ సహకారం అందించడం అభినందనీయమని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుకు స్వచ్ఛంద సంస్థలు కృషి చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మెడ్వన్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

### మెదక్ ఎంపి సీటు బీరయ్యకు కేటాయించాలి

**న్యాల్‌కల్, జనవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారులు, బిసి వర్గాల ఆశాజ్యోతి బీరయ్య యాదవ్‌కు బిఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ సీటును కేటాయించాలని మండల సర్పంచ్‌లు ఫోరం ప్రధాన కార్యదర్శి, మల్లి సర్పంచ్, ఉమ్మడి మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సమితి విద్యార్థి విభాగం మాజీ అధ్యక్షులు మారుతి యాదవ్ వినతి చేశారు. బీరయ్య యాదవ్‌కు మెదక్ ఎంపి సీటు కేటాయిస్తే భారీ మెజార్టీతో పార్లమెంట్ మెట్లు ఎక్కేలా తమ వంతు కృషి చేస్తామని, బీరయ్య యాదవ్ గెలుపు నల్లేరు మీద నడకలా ఉంటుందన్నారు. బిఆర్ఎస్ అధిష్టానం బీరయ్య యాదవ్‌కు అవకాశం కల్పించాలని మారుతి యాదవ్ సూచించారు.

### అభివృద్ధి పనులు పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**బెజ్జంకి, జనవరి 28, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో నిర్మాణ దిశలో ఉన్న పలు అభివృద్దిపనులతోపాటు ప్రారంభానికి సిద్ధంగా ఉన్న భవనాలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్‌ల ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణ దిశలో ఉన్న అభివృద్ధి పనులపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండి వేణు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహంకాళి ప్రవీణ్, బండిపల్లి రాజు, హరికృష్ణ, ప్రభాకర్, మల్లేశం, ఏలయ్య, రొడ్డ మల్లేశం,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పనులు పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## విద్యుదాఘాతంతో బాలుడి మృతి

**హుస్నాబాద్, జనవరి 28, ప్రభాతవార్త :** పట్టణంలోని బస్ డిపో వెనక కాలనీలో సయ్యద్ సాదిక్‌అన్వర్(6) ఇంటిపైకి ఎక్కి ఆడుకుంటున్న సమయంలో విద్యుత్ తీగలు తగిలి షాక్‌కు గురైకొట్టుంకుంటుండగా గమణించిన స్థానికులు ఇంటి వెనకాల పనులు చేసుకుంటున్న కుటుంబ సభ్యులకు తెలిపగా వారు బాలున్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పరిక్షించిన వైద్యులు బాలుడు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. అప్పటి వరకు తమకళ్ల ముందే ఆడుకున్న కొడుకు మరిణించాడనే విషయం తెలిసిన కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.ఈ విషయంపై బాలుడి తండ్రి సయ్యద్ సంశీర్ ఇచ్చిన ఫిర్యాదే మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసుతన్నట్లు ఎస్ఐ తోట మహేష్ తెలిపారు.

## కారు బోల్తా.. ఒకరికి తీవ్ర గాయాలు

**మరో ముగ్గురికి స్వల్ప గాయాలు**

**చౌటకూరు, జనవరి 28, ప్రభాతవార్త:** టైరు పేలిపోవడంతో కారు బోల్తా పడిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున మండల పరిధిలోని 161వ జాతీయ రహదారిపై జరిగింది. ఎస్ఐ క్రాంతి కుమార్ పాటిల్ కథనం ప్రకారం... హైదరాబాద్ నుంచి పెద్దశంకరంపేటకు కారులో ఓ కుటుంబ సభ్యులు పయనమయ్యారు. చౌట్‌కూర్ ప్లైఓవర్ వద్దకు చేరుకోగానే కారు ముందు టైరు పగిలిపోవడంతో రోడ్డు పక్కనే ఉన్న గోతిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నర్సింలుకు తీవ్ర గాయాలు కాగా ఖాద్రి రాణి, చిన్నారులు సందేశ్, రక్షితలు సురక్షితంగా (స్వల్ప గాయాలతో) బయటపడ్డారు. క్షతగాత్రుడు నర్సింలును చికిత్స నిమిత్తం 108లో ప్రభుత్వ ఆసుపతికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ క్రాంతికుమార్ పాటిల్ పేర్కొన్నారు.



బోల్తాపడిన కారును క్రేన్‌తో తీస్తున్న దృశ్యం